జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 14 సంచిక 319 విశాఖపట్నం బుధవారం 04 ఆగష్టు 2021 8 పేజీలు వెల : 5.00

## వర్క్‌ఫ్రం హోం బలోపేతం...

# డిజిటల్ లైబ్రరీ సమీక్షలో సీఎం

అమరావతి,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: వర్క్ ఫ్రం హోం కాన్సెప్ట్‌ను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐటీ శాఖ, డిజిటల్ లైబ్రరీపై సీఎం వైఎస్ జగన్ మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. గ్రామాలకు మంచి సామర్థ్యం గల ఇంటర్నెట్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రైమరీ,



సెకండరీ ఎడ్యుకేషన్‌తోపాటు.. గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఉపయోగకరంగా డిజిటల్ లైబ్రరీలు ఉండాలని అధికారులకు సూచించారు. డిజిటల్ లైబ్రరీల్లో కామన్ ఎంట్రన్స్ టెస్టులతోపాటు.. అన్ని రకాల పోటీల పరీక్షలకు అందుబాటులో స్టడీ మెటీరియల్ ఉండాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలకూ ఇంటర్నెట్ సదుపాయం అందించాలని, నిరంతరం ఇంటర్నెట్ కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని, తొలి విడతలో 4,530 డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆగస్టు 15న పనులు ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఈలోగా స్థలాలు గుర్తించి హ్యాండోవర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నాటికి డిజిటల్ లైబ్రరీల పనులు పూర్తయ్యేలా.. ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ సమావేశంలో మంత్రి గౌతమ్‌రెడ్డి, ఐటీ, ఫైబర్ నెట్, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కోసం ...

## న్యాయస్థానాలను ఆశ్రయిద్దాం: విజయసాయి రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్టీల్ ప్లాంట్ కార్మికులు ఢిల్లీలో వరుసగా రెండో రోజు నిర్వహిస్తున్న ధర్నాకు వైఎస్ఆర్‌సీపీ కాంగ్రెస్ ఎంపీలు మద్దతు తెలిపారు. ఆంధ్రా భవన్ ఆవరణలో మంగళవారం ఉక్కు కార్మికులు చేపట్టిన ఆందోళనకు వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ "ఉక్కు కార్మికులకు భరోసా ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు కార్మిక సంఘాలు తలపెట్టిన ఈ ఉద్యమాన్ని ఒక ఏడాది పాటు ఇదేలా కొనసాగిస్తే సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడుతుంది.



(మిగతా 2లో..)

## ఢిల్లీలో పి.వి.సింధును సత్కరించిన కేంద్ర మంత్రులు

న్యూఢిల్లీ,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: టోక్యో ఒలింపిక్స్-2020 బ్యాడ్మింటన్‌లో కాంస్యం సాధించిన పి.వి.సింధును, ఆమె కోచ్ పార్క్ టే శాంగ్‌ను కేంద్ర మంత్రులు న్యూఢిల్లీలో ఘనంగా సన్మానించారు. క్రీడా-యువజన వ్యవహారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సాంస్కృతిక-పర్యాటక, ఈశాన్యభారత అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తదితరులు సత్కరించారు. "భారత అత్యంత గొప్ప ఒలింపియన్లలో పి.వి.సింధు కూడా ఒకరని, దేశం తరఫున ఆడాలని పరితపించే భారత క్రీడాకారులందరికీ ఆమె ఆదర్శమని అనురాగ్ ఠాకూర్ అన్నారు. సెమీఫైనల్స్ చేరడంలో






వైఫల్యంపై నిరాశ చెందినప్పటికీ ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి పతకం సాధించడం ఎంతో సంతోషం కలిగించిందని సింధు అన్నారు. తన కోసం ఎన్నో త్యాగాలు చేయడంతోపాటు నిరంతరం మద్దతునిచ్చిన తల్లిదండ్రులకు, తన కల నిజమయ్యేలా సదా తోడ్పాటునిచ్చిన కోచ్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సింధు చెప్పారు. కార్యక్రమంలో సింధు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఊరట

అమరావతి,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఊరట లభించింది. రాష్ట్ర ప్రభుత్వం సీబీఏఎస్ పరీక్షలు రద్దు చేసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రొబేషరనీని ఖరారు చేసేందుకు నిర్వహించే రెండు పరీక్షల్లో ఒకటైన సీబీఏఎస్ న రద్దు చేయాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సీఎం ముఖ్య సలహాదారు అజేయ కల్లం చెప్పారని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నా్యారాయణ పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులకు సీబీఏఎస్ పరీక్షను తొలగించాలని కోరుతూ అజేయ కల్లంను కలిసినట్లు ఆయన తెలిపారు. తమ విజ్ఞప్తిపై ఆయన స్పందించి సీఎం జగన్ ను సంప్రందించినట్లు చెప్పారు. పరీక్షను రద్దు చేసినందుకు సీఎం జగన్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రద్దు



అమరావతి,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రద్దయ్యాయి. కొవిడ్ కారణంగా 2021 విద్యా సంవత్సరానికి గాను పరీక్షలను రద్దు చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యేందుకు ఫీజు చెల్లించిన, నమోదు చేసుకున్న విద్యార్థులందరినీ ఉత్తీర్ణులుగా పరిగణిస్తున్నట్లు వెల్లడించింది. ఏపీ విద్యాశాఖ ఇటీవల రెగ్యులర్ టెన్త్, ఇంటర్ పరీక్షలను రద్దు చేసిన విషయం తెలిసిందే.

## అమర్ రాజా బ్యాటరీ సంస్థ పోవడం కాదు.. ఏపీ ప్రభుత్వమే పొమ్మంటోంది: సజ్జల

అమరావతి,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి:ప్రముఖ బ్యాటరీ సంస్థ అమర్ రాజా సంస్థ ఏపీకి గుడ్ బై చెప్పనున్నట్లుగా వస్తున్నవార్తలపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. అమర్ రాజా బాటరీ కంపెనీ వల్ల విష పదార్థాలు వస్తున్నాయని రాష్ట్ర హైకోర్టు ధృవీకరించిందన్న ఆయన.. అమర్ రాజా సంస్థ పోవడం కాదు ప్రభుత్వమే పొమ్మంటోందని సజ్జల స్పష్టం చేశారు. చంద్రబాబు ఆందోళనలను ప్రజలు ఎవరూ గుర్తించరన్నారు. చంద్రబాబు నిర్వాకంతోనే రాష్ట్రంలో గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయని.. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు టీడీపీకి లేదని సజ్జల ధ్వజమెత్తారు. తాడేపల్లిలో మంగళవారం సజ్జల మీడియాతో మాట్లాడారు.ఇదిలావుంటే, బ్యాటరీ సెక్టార్ లో దేశంలోనే రెండవ అతిపెద్ద సంస్థ అమర్ రాజా. టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ కుటుంబానికి చెందిన ఈ సంస్థకు ప్రస్తుతం ఆయనే డైరెక్టర్ గా ఉన్నారు. చిత్తూరు జిల్లా నుండే అన్ని కార్యకలాపాలను సాగించే ఈ కంపెనీలో బ్యాటరీలు, ఇన్వెర్టర్లతో పాటు కొన్ని ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ కూడా సాగుతుంది. ప్రస్తుతం ఈ సంస్థలో 15 వేలమందికి పైగా స్వయంగా ఉపాధి పొందుతున్నారు. ఏడాదికి 1 బిలియన్ డాలర్ల టర్నోవర్ కలిగి ఉన్న ఈ సంస్థ ఏడాదికి పన్నుల రూపంలో రూ.2400 కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తంలో ఏపీకి రూ.1200 కోట్లు పన్ను వెళ్తుండగా(మిగతా 2లో..)



## ముగిసిన కృష్ణా, గోదావరి బోర్డుల సమన్వయ కమిటీ భేటీ

### హాజరు కాని తెలంగాణ ట్రాన్స్కో, జెన్‌కో అధికారులు

హైదరాబాద్,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి:జలసౌధలో జరిగిన కృష్ణా, గోదావరి బోర్డుల సమన్వయ కమిటీ భేటీ ముగిసింది. ఈ సమావేశానికి బోర్డు సభ్య కార్యదర్శులు, కేంద్ర జలశక్తిశాఖ ప్రతినిధి తదితరులు హాజరయ్యారు.అదే విధంగా... ఆంధ్రప్రదేశ్ నుంచి ఈఎన్‌సీ, ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులు హాజరయ్యారు. అయితే, తెలంగాణకు చెందిన ట్రాన్స్కో, జెన్‌కో అధికారులు మాత్రం సమావేశానికి రాలేదు. ఇక భేటీ అనంతరం ఏపీ ఈఎన్‌సీ మాట్లాడుతూ... "గెజిట్ ప్రకారం ప్రాజెక్టుల వివరాలు ఇవ్వాలన్న కృష్ణా, గోదావరి బోర్డులు నోటిఫికేషన్‌లో కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని చెప్పాం. టైం షెడ్యూల్ ప్రకారం సమాచారం కావాలని కోరారు" అని తెలిపారు.కాగా నదీ జలాల విషయంలో బోర్డులకు పూర్తిస్థాయి అధికారాలు కేటాయిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో.. గత నెల 29న గోదావరి బోర్డు.. సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ కమిటీ భేటీ నిర్వహించనున్నట్లు 30న రెండు తెలుగు రాష్ట్రాలకు లేఖ రాసింది. అయితే, ఈ అంశంపై సోమవారం స్పందించిన తెలంగాణ ప్రభుత్వం.. ప్రాజెక్టులను గోదావరి బోర్డు పరిధిలోకి తీసుకెళ్తే రాష్ట్రాలకు తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయని, అందుకే వీటిని పూర్తిస్థాయి బోర్డు భేటీలో చర్చించాల్సి ఉందని పేర్కొంది. (మిగతా 2లో..)







స్నేహా
గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్పూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# కొండపల్లి మైనింగ్ సెగలు..!



విజయవాడ, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: కొండపల్లి కొండను తవ్వింది ఎవరు? తవ్వుకుని లాభపడింది ఎవరు? కొండ కరుగుతున్న సమయంలో రాజకీయ సెగ ఎందుకు రాజుకుంది? పైచెయ్యి సాధించాలనే ఎత్తులు అనూహ్య మలుపులు తిరుగుతున్నాయా? మాటలతో ఒకరు.. సాంకేతిక అంశాలతో ఇంకొకరు.. ఒకరినొకరు ఇరుకున పెట్టుకునే వ్యూహాలు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి.కృష్ణాజిల్లా మైలవరం నియోజకవర్గంలో రాజకీయాలు సీజన్‌తో సంబంధం లేకుండా ఎప్పుడూ రగులుతూనే ఉంటాయి. ఎన్నికలకు ముందు, ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత ఇలా పరిస్థితులు ఎలా ఉన్నా వైసీపీ, టీడీపీ మధ్య కనప్పుబనప్పులు కామన్. దీనికంతటికీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమాలే కారణం. గతంలో నందిగామ కేంద్రంగా జరిగే వ్యవహారాలు ఇప్పుడు మైలవరానికి షిఫ్ట్ అయ్యాయి తప్ప.. మిగతాదంతా సేమ్ టు సేమ్. తాజాగా వీరిద్దరి మధ్య వివాదం తారాస్థాయికి చేరుకోవటానికి ప్రధాన కారణం కొండపల్లి క్వారీయింగ్. టీడీపీ హయాంలో అక్రమంగా తవ్వేశారంటే.. కాదు వైసీపీ హయాంలోనే తవ్వేశారని పరస్పరం ఆరోపణల పర్వం కొనసాగుతోంది. ఇప్పుడది మరింత పీక్‌కు వెళ్లింది.గత ప్రభుత్వ హయాంలోనూ కొండపల్లిలో మైనింగ్ జరిగింది. ఆ అంశంపైనే వైసీపీ సర్కార్ ఇప్పుడు ప్రధానంగా ఫోకస్ పెట్టింది. దేవినేని ఉమా మంత్రిగా ఉన్న సమయంలో ఆయన స్వయంగా వచ్చి క్రషర్లు ప్రారంభించారు. వాటికి సంబంధించిన ఫొటోలను, వీడియోలను సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్నాయి వైసీపీ శ్రేణులు. టీడీపీకి చెందిన కొందరు నాయకులకు కూడా ఇక్కడ మైనింగ్ ఉంది. రెవెన్యూ భూమి కావడంతో మైనింగ్ చేస్తున్నామంటున్నారు టీడీపీ నాయకులు. దేవినేని ఉమా ఎందుకు అటవీ భూమిగా ఆరోపిస్తున్నారో తెలియడం లేదని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. ఆ వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. అధికారపార్టీని ప్రశ్నిస్తున్న టీడీపీని ఇరకాటంలో పెట్టేందుకు ఈ వీడియోలను, ఫొటోలను అస్త్రాలుగా సంధిస్తోంది వైసీపీ.కొండపల్లి క్వారీయింగ్‌లో రెండు ప్రభుత్వాల హయాంలో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరిగిందనే వాదన ఉంది. వైసీపీ హయాంలో జరిగిన మైనింగ్‌కు సంబంధించి ఇప్పటికే ఒకసారి 10 లక్షల ఫైన్ వేశారు. 8 జేసీబీలు, 7 టిప్పర్లను సీజ్ చేశారు. అయితే గత ఐదేళ్లకాలంలో అటవీ భూముల్లో జరిగిన మైనింగ్‌కు వైసీపీయే కారణమన్న ఉమా ఆరోపణలకు చెక్ పెట్టడానికి అధికారపార్టీ గట్టి హోంవర్క్ చేస్తోందట. 2014 నుంచి 2019 వరకు వివాదాలకు కేంద్రంగా ఉన్న 143, 26/1 సర్వే నంబర్లలో జరిగిన తవ్వకాలపై గూగుల్ మ్యాపింగ్‌ను వైసీపీ బయటకు తీసింది. ఏటా ఆ సర్వే నంబరులో జరిగిన మార్పులను ప్రజల ముందు పెడుతోంది. వైసీపీ హయాంలో నిబంధనలకు మించి జరిగిన మైనింగ్‌పై ఇప్పటికే అధికారులు చర్యలు తీసుకున్నారు. అందువల్ల గూగుల్ చిత్రాల ఆధారంగా.. సాంకేతిక అంశాలను ఒడిసిపట్టి మాజీ మంత్రి ఉమాపై చర్యలు తీసుకోవడానికి వైసీపీ సిద్ధమవుతున్నట్టు సమాచారం. దీంతో కొండపల్లి మైనింగ్ ప్రాంతానికి వెళ్లి వేరే కేసులో ఇరుక్కున్న ఉమాను.. ఈ విషయంలో పక్కగా కార్నర్ చేయబోతోంది. మరి.. ఈ రగడ రానున్న రోజుల్లో ఇంకెన్ని మలుపులు తీసుకుంటుందో చూడాలి.

## విశాఖ ఉక్కు కోసం ...

## న్యాయస్థానాలను ఆశ్రయిద్దాం: విజయసాయి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు ముందు పెట్టుకుని ఏ ప్రభుత్వమూ ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకోదు" అని తెలిపారు. ఒక సంవత్సరం పాటు పోరాటాన్ని కొనసాగించాలంటే మనం అందరం కలిసి సంఘటితంగా పోరాటం చేయాలని విజయసాయిరెడ్డి పిలుపు ఇచ్చారు. అవసరమైతే కోర్టులను ఆశ్రయించి ప్రైవేటీకరణ ప్రక్రియపై స్టే తీసుకురావాలని సూచించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వం నిర్ణయంలోనే అనేక అవకతవకలు ఉన్నాయని.. అవన్నీ ప్రభుత్వంలోని పెద్దలకు తెలుసు అన్నారు. కాబట్టి న్యాయస్థానాల్ని ఆశ్రయించి ఈ ప్రైవేటీకరణ ప్రక్రియను నిలిపివేయడానికి ప్రయత్నాలు చేయాలని అన్నారు. ఉక్కు కార్మికుల పోరాటంలో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాఖ ఉక్కు కార్మికులు, ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలని ఎల్లవేళలా కోరుకుంటున్నారని విజయసాయి రెడ్డి తెలిపారు.

## ముగిసిన కృష్ణా, గోదావరి బోర్డుల సమన్వయ కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

బోర్డు భేటీలో అభిప్రాయాలు, మార్గదర్శకాలు తెలుసుకోకుండా నేరుగా సమన్వయ కమిటీ భేటీలో గెజిట్‌పై చర్చించడం సాధ్యం కాదని తెలిపింది.అయితే దీనిపై గోదావరి బోర్డు వెంటనే స్పందించి గత నెల 28న కేంద్ర జల శక్తి శాఖ జాయింట్ సెక్రటరీ సంజయ్ అవస్థీ రాసిన లేఖను ప్రస్తావిస్తూ తెలంగాణకు లేఖ రాసింది.'గెజిట్ నోటిఫికేషన్ అమలుకు ఒక నిర్దిష్ట సమయాన్ని పేర్కొన్నాం. దీనికి అనుగుణంగా అవసరమైన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక, తగిన సమాచారం ఆగస్టు 2లోగా మాకు ఇవ్వాలి' అని కేంద్రం రాసిన లేఖను బోర్డు తన లేఖలో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలోనే సమన్వయ కమిటీ భేటీని అత్యవసరంగా నిర్వహిస్తున్నామని వెల్లడించింది. అదే విధంగా.. కృష్ణా బోర్డు సైతం 12 మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తూ సోమవారమే లేఖ రాసింది. అయితే ఈ భేటీకి తెలంగాణ అధికారులు గైర్హాజరు కావడం గమనార్హం. ఈ క్రమంలో... కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. పూర్తిస్థాయి బోర్డు సమావేశం నిర్వహిస్తే హాజరవుతామని తెలిపింది.

## వాళ్లకు గుడ్... వీళ్లకు బ్యాడ్

### మరో 6 నెలల తర్వాతే కేబినెట్ విస్తరణ

గుంటూరు, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తయింది. మరో ఆరునెలల్లో మంత్రి వర్గ మార్పు చేర్పులు ఉంటాయని ఆశావహులు ఆశగా ఎదురుచూస్తున్నారు. తన క్యాబినెట్ టీం రెండున్నరేళ్ళు మాత్రమే పదవుల్లో ఉండబోతున్నట్లు ప్రమాణ స్వీకారం నాడే జగన్ ప్రకటించారు. దాంతో మంత్రి పదవి తొలి క్యాబినెట్ లో దక్కని చాలామంది ఆశావహులు రెండున్నరేళ్ల సమయం ఎప్పుడు పూర్తి అవుతుందా అని చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్నారు. ఆ సమయం ఇప్పుడు దగ్గరపడింది. ఇప్పటికే నామినేటెడ్ పదవుల పందేరాన్ని జగన్ మొదలు పెట్టేశారు. దాంతో ఇప్పుడు వైసీపీ లో ఎన్నడు లేనంత జోష్ కనిపిస్తుంది.కరోనా కారణంగా గత ఏడాదిన్నరగా మంత్రులు తమ బాధ్యతలను నిర్వర్తించింది ఏమీ లేదు. దాంతో ఏదో ఉన్నాం పోయాం అనుకోవడానికి తప్ప ఈ పదవి లో సంతృప్తి లేదని పలువురు అధిష్టానం దగ్గర ఇటీవల వ్యాఖ్యానించినట్లు తెలుస్తుంది. వారి బాధను అర్థం చేసుకున్న అధినేత జగన్ రెండున్నరేళ్ళ పదవీకాలాన్ని మరో ఆరునెలలు పొడిగించి అప్పుడు కొత్త టీం తో ఎన్నికలకు వెళ్లాలని జగన్ యోచన చేస్తున్నట్లు వైసిపి లో చర్చ సాగుతుంది. ఇటీవల జగన్ నిర్వహించిన క్యాబినెట్ భేటీ లో సమావేశం ముగిశాకా ముఖ్యమంత్రి సూచన ప్రాయంగా ఈ మాట చెప్పినట్లు తెలుస్తుంది.151 సీట్లతో బంపర్ విక్టరీ తో అధికారంలోకి వచ్చినా అంతే స్థాయిలో మంత్రి పదవులపై పార్టీ నేతల వత్తిడి అధినేతపై ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అందరిని సంతృప్తి పరిచేందుకే జగన్ రెండున్నరేళ్ల స్కిం ప్రకటించి ఆ వత్తిడిని నాడు అధిగమించారు. ఇప్పుడు తిరిగి కాలం సమీపిస్తున్న పరిస్థితుల్లో కొత్త టీం కూర్పు కి మరికొంత సమయం తరువాత కొత్త క్యాబినెట్ కూర్పు చేయనున్నట్లు తెలుస్తుంది. అప్పటివరకు మరో ఏడాదిపాటు ప్రస్తుత మంత్రులు కరోనా గిఫ్ట్ గా తమ పదవుల్లో హ్యాపీగా ఉండొచ్చని అంటున్నారు.

## వైసీపీ ఎంపీలపై బీజేపీ కన్ను

విజయవాడ, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీకి ఈసారి పాతిక ఎంపీ సీట్లు వస్తాయా. అంటే అవును అన్న మాట సొంత పార్టీలో వినిపిస్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుచుకున్న 22 సీట్లతో పాటు టీడీపీ సీట్లు మూడింటినీ కూడా గెలుచుకోవడానికి వైసీపీ మాస్టర్ ప్లాన్ వేస్తోంది. ఏపీలో టీడీపీని తుడిచిపెట్టేస్తామని కూడా ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఏపీలో చంద్రబాబు అధికారంలో ఉన్నపుడూ ఫెయిల్ అయ్యారు. విపక్షంలోకి వచ్చాక కూడా ఇంకా దారుణంగా విఫలమయ్యారని వైసీపీ అంచనా వేస్తోంది. వైసీపీ పాలన సగానికి వచ్చినా కూడా ఎక్కడా ప్రజా వ్యతిరేకత లేదని వారు గుర్తుచేస్తున్నారు. ఇదే తీరున జగన్ దూకుడుగా ముందుకు సాగుతారని, వచ్చే ఎన్నికలు టీడీపీకి కీలకం కాబట్టి ఆ పార్టీని ఏపీ రాజకీయ తెర మీద నుంచి లేకుండా చేయడమే వైసీపీ టార్గెట్ అంటున్నారు. ఇక తిరుపతి ఉప ఎన్నికతో పాటు ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం మీద తాడిపత్రి మినహా ఎక్కడా టీడీపీ గెలవలేదు. ఇదే తమ ప్రభుత్వంపై చిన్న వ్యతిరేకత కూడా లేదని చెప్పేందుకు నిదర్శనం అని అంటున్నారు. చంద్రబాబుకు చివరి ఎన్నికలను చేదు అనుభవంగా మిగిల్చి టీడీపీని శాశ్వతంగా లేకుండా చేయాలన్నదే ఇపుడు వైసీపీ వ్యూహంగా ఉందట. మరి ఏపీలో పాతిక ఎంపీ సీట్లు ఎందుకు గెలుస్తామో కూడా ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీకి పూర్తి మెజారిటీ రాదు అంటున్నారు. మోడీ పట్ల గతంలో ఉన్న మోజు జనాలలో బాగా తగ్గిందని, అందువల్ల ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 200 సీట్లు వస్తే గొప్ప అంటున్నారు.అపుడు కచ్చితంగా ఏపీలోని పాతిక సీట్లు కీలకం అవుతాయని కూడా లెక్కలు వేస్తున్నారు. అలా బీజేపీకి మద్దతు ఇచ్చి ఏపీకి రావాల్సిన ప్రయోజనాలను తెచ్చుకోవడం పైనే జగన్ దృష్టి సారిస్తారు అన్నది వైసీపీ నేతల మాటగా ఉంది. ఇక ఏపీలో రాజకీయ పరిస్థితి మీద బీజేపీ కూడా అంతర్గతంగా సర్వే జరిపించుకుందని అంటున్నారు. ఏపీలో టీడీపీ పరిస్థితి క్షేత్ర స్థాయిలో దారుణంగా ఉందని అంటున్నారు. అదే సమయంలో వైసీపీ బలంగా ఉందని బీజపీ కేంద్ర పెద్దలకు నివేదికలు అందాయట. అందుకే వారు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ జగన్ తో సావాసం చేయాలని నిర్ణయించుకున్నారని అంటున్నారు.బాబుతో పోలిస్తే జగన్ లో ఉన్నది విశ్వసనీయత. మాట ఇస్తే వెనక్కు పోరని, మిత్రులను కాదని ముందుకు వెళ్లరని బీజేపీ నేతలు నమ్ముతున్నారు. అన్నింటికీ మించి వైసీపీ అధినేత జగన్ యాంటీ కాంగ్రెస్ అన్నదే బీజేపీకి బాగా నచ్చుతోందిట. దేశంలో కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని బీజేపీ ఎలా కోరుకుంటుందో జగన్ కూడా అలాగే కోరుకుంటున్నారుట. దాంతో తమకు సీట్లు తగ్గినా కూడా జగన్ భరోసాగా ఉంటారని బీజేపీ పెద్దలు కూడా గట్టి నమ్మకంతో ఉన్నారని చెబుతున్నారు. అందుకే ఇటీవల అనేక అంశాల్లో జగన్ పట్ల చూసీ చూడని ధోరణితో కేంద్రం ఉంటోందంటున్నారు.

## అమర్ రాజా బ్యాటరీ సంస్థ పోవడం కాదు..

## ఏపీ ప్రభుత్వమే పొమ్మంటోంది: సజ్జల

(మొదటి పేజీ తరువాయి)

మిగతాది కేంద్రానికి వెళ్తుంది. చిత్తూరు, నెల్లూరుతో పాటు రాయలసీమలో ఈ సంస్థలో ఉపాధి దొరికేలా విద్యాసంస్థలు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాయి.అయితే, తాజాగా ఈ ప్రతిష్టాత్మక సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తరలి పోతున్నట్లుగా ఏపీ రాజకీయ, వ్యాపార వర్గాలలో వినిపిస్తుంది. కొద్దిరోజులుగా ఏపీ ప్రభుత్వం.. అమర్ రాజా సంస్థకు మధ్య పలు వివాదాలు జరుగుతున్నాయి. అవి రాజకీయ పరమైన కారణాలా లేక వ్యాపారం సంబంధ లావాదేవీల అన్నది పక్కన పెడితే ఇప్పుడు ఈ సంస్థ పొరుగు రాష్ట్రమైన తమిళనాడుకు వెళ్లేందుకు సిద్దమైనట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే తమిళనాడు సీఎం స్టాలిన్‌తో అమరరాజా యాజమాన్యం చర్చలు జరపగా.. స్టాలిన్ రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానించినట్లుగా చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

## జమ్మలమడుగులో ఏం జరుగుతోంది...?




కడప, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: ఆయన నిన్న గాక మొన్న వచ్చారు. దశాబ్దాల నాటి నుంచి పాతుకుపోయిన ఆయనను ఈయన తరిమికొట్టాలనుకుంటున్నారు. అదేంకుదరదని ఆయన అడ్డంతిరుగుతున్నారు. ఇదీ స్థూలంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న పరిస్థితి. ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రామసుబ్బారెడ్డికి మధ్య రోజురోజుకూ విభేధాలు ముదురుతున్నాయి. జమ్మలమడుగులో పట్టు సంపాదించుకునేందుకు ఇరు వర్గాలు చేస్తున్న ప్రయత్నాలు పార్టీని అభాసుపాలు చేస్తున్నాయి.జమ్మలమడుగులో రామసుబ్బారెడ్డి, సుధీర్ రెడ్డిల మధ్య అనేకసార్లు హైకమాండ్ పంచాయతీ చేసింది. ఇద్దరినీ సర్ది చెప్పే ప్రయత్నం చేసింది. రాజీ ఫార్ములాను కూడా సూచించింది. వచ్చే ఎన్నికలలో టిక్కెట్ తిరిగి సుధీర్ రెడ్డికే ఇస్తామని రామసుబ్బారెడ్డికి స్పష్టం చేసింది. అదే సమయంలో రామసుబ్బారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చింది. దీంతో జమ్మలమడుగులో రెండు వర్గాలు సర్దుకుపోతాయని అంతా భావించారు.ఇటీవల నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా రామసుబ్బారెడ్డికి ఇవ్వకపోవడంతో ఆయనకు ఎమ్మెల్సీ గ్యారంటీ అయింది. అయితే తనకు అడుగడుగునా అవమానాలు జరుగుతున్నాయని రామసుబ్బారెడ్డి వాపోతున్నారు. తనకు ఏ సమావేశంలోనూ ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇవ్వడం లేదని, తనను కలుపుకుని పోవడం లేదని ఆయన ఆరోపిస్తున్నారు. నిజానికి సుధీర్ రెడ్డికే రామసుబ్బారెడ్డి అవసరం ఉంది. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు కావాలంటే రామసుబ్బారెడ్డితో సఖ్యతగా మసలుకోవడం సుధీర్ రెడ్డికి మేలు.ఎందుకంటే హైకమాండ్ వచ్చే ఎన్నికల్లోనూ సుధీర్ రెడ్డికే టిక్కెట్ కన్ఫర్మ్ చేసింది. ప్రత్యర్థిగా ఖచ్చితంగా ఆదినారాయణరెడ్డి తలపడతారు. ఈ సమయంలో రామసుబ్బారెడ్డి ఆసరా ఉంటే సులువుగా మరోసారి విజయం సాధించవచ్చు. కానీ సుధీర్ రెడ్డి తన చర్యలతో ఆయనను దూరం చేసుకుంటున్నారు. రామసుబ్బారెడ్డి పరోక్షంగా ప్రత్యర్థులతో వచ్చే ఎన్నికల్లో చేయి కలిపితే సుధీర్ రెడ్డికి సినిమాయే కనపడుతుంది. సర్దుకుపోవాల్సిన సమయంలో సుధీర్ రెడ్డి రెచ్చిపోతుండట సరికాదన్నది పార్టీ నేతల అభిప్రాయం.

## ఆంధ్రా కాంగ్రెస్ పై ఏఐసీసీ దృష్టి

విజయవాడ, ఆగస్టు 3, :ఏపీ కాంగ్రెస్ వ్యవహారాలపై రాహుల్ కీలక మంతనాలు చేస్తున్నారు. త్వరలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు రాహుల్ గాంధీ. ఆగస్టు 10వ తేదీన ఢిల్లీకి రావాలని కొంతమంది సీనియర్ నేతలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు ఇచ్చింది. ఏపీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పై చర్చించనున్నారు రాహుల్. ఏపీ రాష్ట్రానికి చెందిన కొద్దిమంది సీనియర్ నాయకులతో విడివిడిగా, ముఖాముఖి సమాలోచనలు జరపనున్నారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ పార్టీని ఏపిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర నేతల ఆలోచనలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకోనున్నారు.ఇక రాష్ట్ర నేతల అభిమతం తెలుసుకున్న తర్వాత కీలక నిర్ణయాలు తీసుకోనున్న రాహుల్ గాంధీ. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డా. చింతా మోహన్, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, పిసిసి మాజీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి జే.డి. శీలం, మాజీ ఎమ్.పి డా. కే. వి. పి. రామచంద్ర రావు, ఏఐసిసి సెక్రటరీ గిడుగు రుద్రరాజు లను ఢిల్లీ కి రావాలని కోరింది కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం. ఏపి కి కొత్త పిసిసి అధ్యక్షుడు నియామకం తో సహా, కొంతమంది ఏపి నేతలకు జాతీయ స్థాయి లో బాధ్యతలు అప్పగించాలనే యోచనలో రాహుల్ గాంధీ ఉన్నారు.ఇటీవలే, ఏఐసిసి సంస్థాగత వ్యవహారాల ఇంచార్జ్ జనరల్ సెక్రటరీ కే.సి. వేణుగోపాల్ తో సమావేశమై, విపులంగా చర్చించిన ఏపి ఇంచార్జ్ ఉమన్ చాండి, ఇంచార్జ్ ఏఐసిసి సెక్రటరీలు క్రిస్టోఫర్, మయప్పన్? ఆ తర్వాత రాహుల్ గాంధీతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించి, నివేదికను కూడా అందజేసారు కే.సి. వేణుగోపాల్, ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ ఏఐసిసి జనరల్ సెక్రటరీ ఉమన్ చాండీ, ఇంచార్జ్ ఏఐసిసి సెక్రటరీలు క్రిస్టోఫర్, మయప్పన్?. ఏపిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు కొన్ని సూచనలతో కూడిన కార్యాచరణ ను రాహుల్ గాంధీ కి అందజేసారు ఇంచార్జ్ జనరల్ సెక్రటరీ ఉమన్ చాండి. అవసరాన్ని బట్టి మరికొంతమంది ఏపి రాష్ట్ర నేతలను కూడా రాహుల్ గాంధీ విడిగా కలిసే అవకాశం ఉంది. ఈ కసరత్తంతా పూర్తయిన తర్వాత సెప్టెంబర్ మొదటివారం లో కొంతమంది రాష్ట్ర నేతలకు పార్టీ పదవులు, బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోనుంది కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం. సెప్టెంబర్ నెలాఖరుకు రాహుల్ గాంధీ ఏపిలో పర్యటించే అవకాశం ఉంది.

## అమరావతి వాసులకు దారేదీ..?




విజయవాడ, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: అమరావతి ఆంధ్రుల కలల రాజధాని. ఇది నన్ను చూసి, నన్ను నమ్మి అప్పగించిన బాధ్యత. అమరావతికి బాండ్స్ జారీ చేస్తే నా మీద నమ్మకంతో 2వేల రెండు వందల కోట్ల రూపాయలు ఇచ్చారు. నా అనుభవం గుర్తించే రుణాలు ఇచ్చేందుకు అంతా ముందుకు వస్తున్నారు. సింగపూర్ వంటి దేశాలతో పాటు మనదేశంలోని అన్ని రాష్ట్రాలు అమరావతి వైపే చూస్తూ ఉన్నాయంటే అది చంద్రబాబు వల్లే. ఇవన్నీ చెప్పింది ఎవరో కాదు నవ్య ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అండ్ ఆయన టీం చేసిన విస్తృత ప్రచారం.ఐదేళ్ళు అరచేతిలో వైకుంఠం చూపడంలో తన అనుభవాన్ని అంతా రంగరించి ఒక్కటి అంటే ఒక్కటి శాశ్వత నిర్మాణం రాజధాని ప్రాంతంలో చేయకపోగా డిజైన్ల పేరుతో కాలక్షేపం చేసిన చంద్రబాబు స్వయంకృత అపరాధం అమరావతి రైతులను నిండా ముంచేసింది. ఆయన్ను నమ్మి హైదరాబాద్ లో సైతం కొందరు ఆస్తులు అమ్ముకుని విజయవాడలో పెట్టుబడులు పెట్టినవారు మట్టికొట్టుకుపోయారు. ఈ చేదు వాస్తవాలన్నీ గవర్నర్ మూడు రాజధానులు ఆమోద ముద్ర వేయడంతో చంద్రబాబు కి క్రిస్టల్ క్లియర్ గా అర్ధమైంది. దాంతో ఈ పరిణామం చంద్రబాబు ను తీవ్రంగా కలచివేసింది. కళ్ళముందే జగన్ సర్కార్ తన డ్రీం ప్రాజెక్ట్ కి మంగళం పాడేయడం జీర్ణించుకోలేకపోయారు బాబురోజులు ఎప్పుడు తాను చెప్పినట్లే ఉండవని చంద్రబాబుకు గద్దె దిగిన నాటినుంచి నెమ్మది నెమ్మదిగా తెలిసి వస్తుంది. అందుకే ఆయన గవర్నర్ ప్రకటన తరువాత భావోద్వేగానికి గురయ్యారు. నా ఆరోగ్యం సహకరిస్తే మరో పదేళ్ళు ఉంటా. నా కోసమా అమరావతి. నన్ను చూసి రైతులు ముందుకు రాలేదు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు వచ్చి భూములు ఇచ్చారు. అమరావతి నాకోసం కాదని ఏదో ఒక రోజు అంతా తెలుసుకుంటారు. ఈ రోజు చీకటి రోజు అని వ్యాఖ్యానించారు. ఇది చంద్రబాబు ఆవేదన ఆందోళన. అంతా నేనే. నా వల్లే ప్రపంచ నగరం, హైదరాబాద్ అభివృద్ధి నాదే. ఇలా గతంలో చెప్పిన చంద్రబాబు వాయిస్ పూర్తిగా మారిపోయింది.

# ప్రాధాన్యతా క్రమంలో రోడ్ల నిర్మాణాలకు సీఎం జగన్మోహనరెడ్డి చర్యలు

- నియోజకవర్గానికి రూ. 47 కోట్ల ఆర్.అండ్.బి నిధులు
- మూడు మండలాల్లోనూ రోడ్ల అభివృద్ధికి చర్యలు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 3: రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో రోడ్లను నిర్మించేందుకు సీఎం జగన్మోహనరెడ్డి చర్యలు చేపట్టారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో ఆర్.అండ్.బి నిధులతో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం రూ. 47.02 కోట్ల నిధులను మంజూరు చేసిందని చెప్పారు. ఈ నిధులతో గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో ఆర్.అండ్.బి రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో కూడా రోడ్ల నిర్మాణాలను ప్రాధాన్యతా క్రమంలో చేపడుతున్నామన్నారు. రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. అలాగే రూ. 16.10 కోట్ల వ్యయంతో గుడివాడ పట్టణంలో పెదకాల్వ సెంటర్ నుండి మందపాడు రైల్వేగేటు వరకు, గుడివాడ - కంకిపాడు ప్రధాన రహదారిని మండల కేంద్రమైన పెదపారుపూడి వరకు నిర్మిస్తున్నామన్నారు. రోడ్లను నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా నిర్మించడం జరుగుతుందన్నారు. రోడ్లకు ఇరువైపులా పెద్ద పెద్ద పంట, మురుగు కాల్వలు ఉన్న ప్రాంతాల్లో కొత్తగా నిర్మించే రోడ్లు పాడవకుండా రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కాగా మున్సిపాలిటీలు, నగరాల్లో రోడ్ల మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించినట్టు చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ సమన్వయంతో రోడ్ల మరమ్మతులకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతోందన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో రూ. 2,205 కోట్ల వ్యయంతో 8,970 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ రోడ్లను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ఏడాది రూ. 417 కోట్లతో స్టేట్ హైవే రోడ్లు, రూ . 515 కోట్లతో మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రానికి పెట్రోల్, డీజిల్ పై వచ్చే సెసను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డెవలప్మెంట్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం మళ్ళించి రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. 2020-21 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో రోడ్ల అభివృద్ధికి రూ. 410 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. వీటిలో రూ. 160 కోట్లతో చేపట్టిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి , ప్రాధాన్యతా క్రమంలో రోడ్ల నిర్మాణాలను చేపట్టేందుకు నోడల్ అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. నేషనల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ అథారిటీ నిధులు రూ. 1,158.53 కోట్లతో రాష్ట్రంలో 99 స్టేట్ హైవేలు, 134 మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. న్యూ



డెవలప్ మెంట్ బ్యాంక్ సహకారంతో రాష్ట్రంలో రోడ్ల కనెక్టవిటీ పెంచుతున్నామన్నారు. మండలాల నుండి జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వెళ్ళే రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కొడాలి నాని తెలిపారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠం



చల్లపల్లి:ఆగస్ట 3 ప్రజాపాలన ప్రతినిధి: పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠం అని పుట్టిన మరుక్షణమే తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని మహిళా పోలీస్ లావణ్య అన్నారు కృష్ణాజిల్లా చల్లపల్లి పార్వతమ్మ తోటలో గల అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా పోలీస్ లావణ్య మాట్లాడుతూ తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు తల్లి బిడ్డ కు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు అన్నారు బిడ్డ పుట్టిన మరుక్షణమే తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని డబ్బాపాలు పట్టించడం ద్వారా అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందన్నారు తల్లి పాలలో పోషక విలువలు కూడిన పోషకాలు ఉంటాయని తెలిపారు అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బిడ్డ తల్లులు గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉంటారని అని చెప్పారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఈశ్వరి పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు

## సేవ్ ఇండియాను విజయవంతం చేయండి



చల్లపల్లి ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: సేవ్ ఇండియా జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం తూర్పు కృష్ణ కమిటీ జిల్లా అధ్యక్షులుయుద్దనపూడి మధు,సిఐటియు తూర్పు కృష్ణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారమంగళవారం స్థానిక బస్టాండ్ సమీపంలో పంచముఖ ఆంజనేయ స్వామి గుడి ఎదుట మండల సి ఐ టి యు శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ,ప్రభుత్వ వ్యవసాయ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని ,కరోనా కారణంగా రవాణా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు జీవనోపాధి కోల్పోయారని వారికి ఆర్థిక సహాయం అందించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక ఉద్యోగ ప్రజలకు వ్యతిరేకంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా అమలుచేస్తున్నవిధానాలకు తిప్పికొట్టేందుకు సాగుతున్న ప్రజా ఉద్యమంలో కార్మికులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు ఆగస్టు 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సేవ్ ఇండియా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెనిగళ్ళ వసంతరావు సిఐటియు మండల శాఖ అధ్యక్షులు గంగాభవాని మంచిర్యాల ఏసుప్రభు ఆటో యూనియన్ నాయకులు మోటుపల్లి రాఘవేంద్రరావుఎల్ శంకర్ నాయక్, కే నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఏ.పీ.ఎస్.ఆర్.టీ.సి నూతన చైర్మన్ కు అభినందనలు తెలిపిన మంత్రి కొడాలి ,శాసనసభ్యులు జోగి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఇటీవల ప్రకటించిన రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవుల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ %ళ% ఏ.పీ.ఎస్.ఆర్.టీ.సి% రి% చైర్మన్ గా నియమితులైన శ్రీ ఏ. మల్లికార్జున రెడ్డి ఈ రోజు విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ కొడాలి నాని మరియు గౌరవ శాసనసభ్యులు శ్రీ జోగి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎంపిక కాబడిన వారికి, శ్రీ జోగి రమేష్ మరియు శ్రీ కొడాలి నాని పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మరియు శాసనసభ్యులు జోగి రమేష్ మాట్లాడుతూ సీఎం శ్రీ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి మాట నిలబెట్టుకున్నారని, ఇప్పుడు చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వారు ఆర్టీసీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేయాలని, సంస్థను లాభాల బాటలో నడపాలని, ప్రయాణీకులకు సకల సదుపాయాలు కల్పించాలని సూచించి, వారికి అభినందనలు తెలిపారు..

## 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికి సెకండ్ డోస్ వ్యాక్సినేషన్ పూర్తి చేయాలి




ఏలూరు,ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికి సెకండ్ డోస్ వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో వ్యాక్సినేషన్, ఫీవర్ సర్వే, థర్డ్ వేవ్ కు ముందస్తు చర్యలు వంటి పలు అంశాలపై మంగళవారం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండవ డోస్ వ్యాక్సినేషన్ పూర్తి కావాలన్నారు. 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల ప్రతీ ఒక్కరికి రెండవ డోస్ వాక్సినేషన్ నూరు శాతం పూర్తి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో విఆర్ డిఎల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాజిటివ్ రేటు ఎక్కువగా నమోదవుతున్న మండలాల్లో , గ్రామ/వార్డు సచివాలయంలో ప్రజలు గుంపులుగా ఉండకుండా భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సోమ,మంగళ వారాల్లో నిర్వహించిన ఫీవర్ సర్వేలో జ్వరంతో బాధపడుతున్న రోగులను గుర్తించాలని, వారికి కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. పాజిటివ్ వచ్చిన వారికి బుధ , గురువారాల్లో ఐసోలేషన్ కిట్స్ అందించాలన్నారు. వారితో మెదటి కాంటాక్ట్ కలిగిన ఏడుగురు ,రెండవ కాంటాక్ట్ కలిగిన ఏడుగురు వ్యక్తులను ట్రేసింగ్ చేసి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. అనుమానితులను హోమ్ ఐసోలేషన్లో ఉంచడంతో పాటు, ఐసోలేషన్ మెడికల్ కిట్స్ అందించాలన్నారు. తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని ఆస్పత్రులలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. థర్డ్ వేవ్ హెచ్చరిక నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాను నాయక్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏ వి ఆర్ మోహన్, ఆశ్రమం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి కుమార్, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి డా. నాగేశ్వరరావు , కాంట్రాక్ట్ ట్రేసింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోషి రాయ్, కోవిడ్ నోడల్ అధికారులు తదితరులుఉన్నారు.

## వరద పరిస్థితి పరిశీలించిన ఎమ్మార్వో శ్రీనివాస్ నాయక్



మచిలీపట్నం ప్రజాపాలన ప్రతినిధి- అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామం నదిలో వరద పరిస్థితిని పరిసీలించిన అవనిగడ్డ తాసిల్దార్ శ్రీనివాస్ నాయిక్. పడవపై ప్రజల రాకపోకలు గురించి పంచాయతీ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం బర్త పాలెపు దుర్గారావు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైఫ్ జాకెట్ తప్పనిసరి ధరించాలని బోటులో తక్కువ మందిని మాత్రమే ఎక్కించి బోటు నడపాలని సూచించారు. వి అర్ వో సత్యనారాయణ. వి అర్ ఏ నాగశ్వరరావు.అవనిగడ్డ పోలీసు సిబ్బంది.తదితరులు ఉన్నారు.

## అవస్థలకు నిలయంగా మారిన ఎడ్లంక గ్రామం



మచిలీపట్నం-ప్రజాపాలన ప్రతినిధి-అవనిగడ్డ మండలం ఎడ్లంక గ్రామ ప్రజలకు మరోసారి తప్పని రహదారి తిప్పలు. సోమవారం కృష్ణ బ్యారేజి నుండి దిగువకు వదిలిన వరద నీరు మంగళవారం తెల్లవారుజామున ఎడ్లంక కాజ్వే రోడ్డు పూర్తిగా మునిగిపోయి గట్టు తెగిపోవడంతో అవనిగడ్డ వెళ్లేందుకు గ్రామస్తులు ప్రమాదకరం అని తెలిసిన గత్యంతరం లేక నదిలో దిగి వెళ్తున్నారు. ఈ గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాలుగా వరదల సమయంలో నదిలో వరద నీరు ప్రవహిస్తూ కాజ్వే రహదారి మునిగిపోయినప్పుడు సరైన రహదారి సౌకర్యం లేక పడవపై ప్రయాణం చేస్తూ ఉంటారు. అలాంటి వరదల సమయంలో పరామర్శకు వచ్చిన రాజకీయ నాయకులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఆ గ్రామస్తులు ఎన్నోసార్లు తమ సమస్యలు వివరించిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర మనస్తాపం చెందుతున్నారు. విపత్తుల సమయంలో ప్రాణాపాయం అని తెలిసిన గత్యంతరం లేని ప్రయాణాలు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకులు బ్రిడ్జి కట్టిస్తామన్న ఎన్నికల హామీలు నిజం చేయమని రాజకీయ నేతలను ఎడ్లంక గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా కోతకు గురయ్యే ముంపు ప్రాంతం అని తెలిసిన సదరు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భవన నిర్మాణాల కోసం మట్టి. బుసక. ఇసుక. తీసుకు వెళ్లేందుకు తవ్వలకాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారని ఈ అలా అనుమతులు ఇచ్చే అధికారులను ఇప్పుడు మా పరిస్థితి ఏంటి అంటూ ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ ఆధారిత పంటలకు ఇతర భవన నిర్మాణాలకు ఖనిజ వనరులు వనరుగా మారిన ఎడ్లంక గ్రామాన్ని కొల్లగొట్టడమేనా కోతకు గురికాకుండా అడ్డుకునే చర్యలు చేస్తారా అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా తమ అవస్థలు గమనించి రహదారి సౌకర్యంతో పాటు నదిపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## అక్రమ మద్యం పై ఉక్కుపాదం మోపుతున్న డి.ఎస్. పి నాగేశ్వర రెడ్డి

### డిఎస్పి నాగేశ్వర్ రెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు సీఐ కనకారావు మెరుపు దాడులు



నందిగామఆగష్టు3ప్రజాపాలన:మండలపరిధిలో కొణతమాత్మకూరు గ్రామం వద్ద తెలంగాణ నుండి అక్ర మంగా 945 మద్యం బాటిళ్లు కారులో నుండి ట్రాక్టర్ ట్రక్కుకు ప్రత్యేకంగా అమర్చిన అరలలో మద్యం బా టిళ్లను మారుస్తూ ఉండగా ఆకస్మిక దాడులు చేసి వా టిని పట్టుకున్నారు.తోటచర్లకు చెందిన ముగ్గురు వ్య క్తులను అదుపులోకి తీసుకుని ఒక కారు, ఒక ట్రాక్టరు ను సీజ్ చేశారు.తోటచర్లకు చెందిన చింతా సూర్యనా రాయణ పలు మార్లు అక్రమ మద్యం ద్వారా పట్టుబ డి ఉన్నందున అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని డి .యస్.పి నాగేశ్వర రెడ్డి తెలిపారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 04, ఆగష్టు 2021

# మూడు రాజధానుల పేరిట భూ దందా!

వైసీపీ అధికారంలోకి రాగానే సౌతాఫ్రికా తరహాలో విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధాని గానూ, అమరావతిని శాసన రాజధాని గానూ, కర్నూలుని న్యాయ రాజధాని గానూ- మూడు రాజధానుల నిర్ణయాన్ని ప్రకటించింది. ఇది పాలనా వికేంద్రీకరణకు, సమగ్ర అభివృద్ధికి, మరీ ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర రాయలసీమల అభివృద్ధికి తోడ్పడుతుందన్నది ప్రభుత్వ వాదన. గత ప్రభుత్వం అమరావతిని రాష్ట్ర రాజధానిగా నిర్ణయించినప్పుడు, దీన్ని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని తలపెట్టింది. అయితే ఈ కేంద్రీకృత రాజధాని నమూనా ఆర్థికం గానూ, పర్యావరణపరం గానూ, లేదా ఉద్యోగ అవకాశాలపరం గానూ వెసులుబాటులేని, సాధ్యం కాని ఒక ప్రాజెక్టు అని అనేకమంది నిపుణులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, టీడీపీ ప్రభుత్వంలో అమరావతి ప్రాజెక్టుకి సంబంధించి భూ అవకతవకలు, ఇన్సయిడర్ ట్రేడింగ్, అవినీతి జరిగిందని వైసీపీ ప్రభుత్వం ఆరోపించింది. అందులో భాగంగానే అమరావతి రాజధాని, పోలవరం వంటి ప్రాజెక్టులపై సమీక్షలు, కమిటీలు వేసి వాటి నివేదికలు ఆధారంగా ముందు కాంట్రాక్టులను రద్దు చేయడం, రివర్స్ టెండరింగ్ లాంటి చర్యలను చేపట్టింది. ఈ చర్యల ద్వారా ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయలు ఆదా అయినట్లు కూడా ప్రకటనలు చేసారు. వివిధ వర్గాలకు చెందిన రైతులు, రాజకీయ పార్టీలు గత 18 నెలలుగా 'జాయింట్ ఏక్షన్ కమిటీ'గా ఏర్పడి, ఈ మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం వైఖరి మునుపటి ప్రభుత్వం కంటే భిన్నంగా ఏమీ లేదు. నాటి ప్రభుత్వం ఎలాగైతే అమరావతి విషయంలో నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యబద్ధమైన చర్చకి తావు ఇవ్వలేదో, అలాగే నేడు వైసీపీ ప్రభుత్వం కూడా నిరసనకారులతో గానీ, రైతు సంఘాలతో గానీ, రాజకీయ పార్టీలతో గానీ ఒక చర్చను పెట్టి ఈ మూడు రాజధానుల ఆవశ్యకతను వివరించక లేకపోయింది. అలా చేయకపోగా, 144 సెక్షన్, సెక్షన్ 30 (పోలీస్ చట్టం) విధిస్తూ నిరసనకారుల్ని (మహిళలని కూడా) కొట్టి వారిని అదుపులోకి తీసుకోవడం వంటివి జరిపింది. ఈ ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం నగరం భూపంపకాలకి, అమ్మకాలకి, ఆక్రమణలకి, లీజులకి - ఒక్క మాటలో చెప్పాలంటే భూ దందాలకి కేంద్రంగా నిలిచింది. విశాఖపట్నంలో చాలా భూమి ప్రభుత్వం ఆధీనంలోనే ఉండటం గమనించదగ్గ విషయం. విశాఖని పరిపాలనా రాజధానిగా ప్రకటించిన వెంటనే, ప్రభుత్వం భూసమీకరణకు ప్రయత్నించగా దానికి గట్టి వ్యతిరేకత ఎదురవటంతో ఆ ప్రయత్నం ఆగిపోయింది. ఆ తరువాత కూడా, చాలా ప్రభుత్వ భూమి, ఉమ్మడి ప్రదేశాలు (%బతీఎఖఅ ఏశీఎఎశీఅం%) ఆక్రమణకి గురవ్వడం, ప్రైవేట్ వ్యక్తుల పరమవ్వడం జరుగుతూనే ఉంది. విశాఖపట్నం-భీమిలి మధ్యలో సుమారు 25కి.మీ. విస్తరణలో చాలా భూమి రియల్ ఎస్టేట్ వ్యక్తులు, రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రస్తుత ప్రభుత్వం బిల్డ్ ఏపీ ప్రాజెక్టులో భాగంగా, ప్రభుత్వ భూముల్ని గుర్తించి వివిధ రకాల మౌలిక వసతులను కల్పించి, నిర్మాణానికై ప్రైవేటు వ్యక్తులకి, ఇతర సంస్థలకి అమ్మడం మొదలుపెట్టింది. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటిదాకా గుర్తించిన చాలా భూమి విశాఖపట్నానికి చెందినదే కావడం గమనార్హం. సిటీలో ప్రధాన ప్రాంతమైన ఆర్కే బీచ్ రోడ్డులో హార్బర్ పార్కు దగ్గరున్న 13.59 ఎకరాల ప్రభుత్వ భూమిని, అప్పటి టీడీపీ ప్రభుత్వం యు.ఎ.ఇ.కి చెందిన 'లులు' గ్రూపుకి లీజుకి ఇవ్వడం జరిగింది. దానిని 2019లో వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి, అదే భూమిని (coastal regulation zone- CRZ II పరిధిలో ఉన్నప్పటికీబీ అంటే ఆ భూమిని చట్టం ప్రకారం ప్రైవేటుపరం చేయడం కుదరదు) ఇప్పుడు పూర్తి అమ్మకానికి పెట్టింది. అదే తరహాలో ఏపీ ప్రభుత్వం కలెక్టర్ కార్యాలయం, తహిసీల్దారు కార్యాలయం, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ఆర్ అండ్ బీ కార్యాలయం, రెవిన్యూ ఉద్యోగుల క్వార్టర్స్, ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీలు, ప్రభుత్వ డైరీ ఫార్మ్, వికలాంగ శిక్షణా కేంద్రం ఉన్నటువంటి వందల ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మడానికి, లీజు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రక్రియ అంతా ప్రభుత్వ భూములు, ఆస్తులు అమ్మడం ద్వారా డబ్బును సమకూర్చుకోవడం తప్ప మరొకటి కాదు. తీరాన్ని ఆనుకొని ఉన్న విశాఖపట్నం సహజంగానే తుఫానులు, వరదలు, సునామీలకి గురయ్యే ప్రాంతం. ప్రభుత్వం పర్యావరణ నిబంధనల్ని ఉల్లఘింస్తూ, కొండల్ని ఆక్రమించుకోవడం, నిర్మాణాలు చేపట్టడం, భూముల్ని యథేచ్ఛగా వాడుకోవడం గమనిస్తుంటే... ఇవన్నీ విశాఖపట్టణం అభివృద్ధిని మరింత అస్థిరపరిచే అంశాలుగానే కనిపిస్తున్నాయి. విశాఖ కేంద్రంగా వైసీపీ ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాలన్నీ అమరావతి లాగానే ఇంకో రియలెస్టేట్ ప్రాజెక్టులా కనిపిస్తున్నాయి. అదే విధంగా విశాఖపట్నం స్టీలు ప్లాంటు, విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టుకి సంబంధించిన కొన్ని ప్రధాన నిర్ణయాలను ఇటీవల తీసుకున్నారు. విశాఖపట్నంలో ఉన్న రైల్వే ఆస్తుల అమ్మకాలతోపాటు, స్టీలు ప్లాంటు, దానికి సంబంధించిన సుమారు 22,372 ఎకరాల భూమిని విక్రయించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. అంతేగాక, విశాఖపట్నం పోర్టు, ఇనుము ధాతు కర్మాగారాలను అదానీ, వేదాంత గ్రూపు లాంటి కార్పోరేట్లకి విక్రయించింది. గంగవరం పోర్టులో ప్రభుత్వానికున్న 1800 ఎకరాల భూమికి (అంటే, 21% వాటా) ఆదాయాన్నీ, మిగిలిన 1052 ఎకరాల భూమికి అద్దెనూ ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పొందుతోంది. అయితే ఇప్పుడు అదానీ పోర్ట్స్, స్పెషల్ ఎకనామిక్ జోనుకి గంగవరం పోర్టుని పూర్తిగా అమ్మాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అదే విధంగా కాకినాడ సెజ్‌లో ప్రభుత్వానికి ఉన్న 51 శాతం వాటాని అరబిందో గ్రూపుకి అమ్మకం పెట్టారు. అలాగే, తూర్పు తీరం నెల్లూరు దగ్గర కృష్ణపట్నం పోర్టులో ఉన్న 100 శాతం వాటాని అదానీ గ్రూపు కొనుక్కోవడానికి సహకరించారు, సముద్ర పర్యావరణాన్ని పట్టించుకోకుండా తూర్పు గోదావరి జిల్లా తొండంగి మండలంలో దివీస్ గ్రూపు ఫార్మా కంపెనీ పెట్టుకోవడానికి అనుమతులు కూడా ఇచ్చారు. టీడీపీ హయాంలో అప్పుడు విపక్షంగా ఉన్న వైసీపీ భోగాపురం ఎయిర్ పోర్టుకి సంబంధించిన భూసేకరణ ప్రక్రియని అడ్డుకున్నప్పటికీ, ఇప్పుడు అదే పార్టీ అధికారంలోకి వచ్చాక, 500 ఎకరాల భూమిని తాను అభివృద్ధి చేస్తూ, మిగిలిన 2200 ఎకరాలను అధునాతన అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్టుగా అభివృద్ధి చేయ డానికి జిఎమ్ఆర్ ఎయిర్పోర్ట్స్ లిమిటెడుతో ఒప్పందం కుదుర్చుకుంది. దీని పర్యవసానంగా అక్కడున్న చిన్న, సన్నకారు రైతులు రెండు ప్రభుత్వాల చేతుల్లోనూ (టీడీపీ, వైసీపీ) ఆ ప్రాంతం నుంచి తొలగించబడ్డారు. అయితే, ఒక వైపు ప్రభుత్వ ఆస్తుల్ని లీజుకి ఇచ్చో, అమ్మకానికి పెట్టో డబ్బుని సమకూర్చుకుంటూ, కార్పోరేటు సంస్థలకు అన్నీ అప్పచెప్తున్న ఏపీ ప్రభుత్వానికి, స్టీలు ప్లాంటునీ, పోర్టులనీ అమ్మకానికి తలపెట్టిన కేంద్రప్రభుత్వానికి తేడా ఏమీ లేకపోగా, కేంద్రాన్ని ప్రశ్నించి, నిలదీసే నైతికత ఎలా వస్తుంది? కార్పోరేట్లుకి ఉపయోగపడే విధంగా విధానాలు తీర్చి దిద్దుకోవడం, ప్రభుత్వ భూముల్ని అమ్మకానికి పెట్టడం, భూ ఒప్పందాలు కుదుర్చుకోవడం, పేదలకి ఇళ్ల పేరుతో దళితులకి కేటాయించిన భూముల్ని లాక్కోవడం, పట్టణ, విద్యుత్తు, ఆస్తి పన్నుల్లో సంస్కరణలు తీసుకురావడం లాంటివే ఈ ప్రభుత్వం అభివృద్ధి నమూనాగా ప్రతిబింబిస్తున్నాయి. అంతేతప్ప, పరిశ్రమల్ని స్థాపించి, ఉపాధి అవకాశాల్ని సృష్టించి అన్ని ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు కనిపించట్లేదు. ఇదిలా ఉంటే, మరోవైపు పోలవరం ప్రాజెక్టు బాధితులైన రైతులు, రైతు కూలీలకి (ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు) 2013 ఎల్.ఎ.ఆర్.ఆర్.ఎ చట్టం క్రింద తగిన పరిహారం ఇవ్వకుండానే వారిని అక్కడనుంచి వెళ్లగొట్టే ప్రయత్నాన్ని ఈ ప్రభుత్వం చేస్తోంది. అందువల్ల ఈ మూడు రాజధానుల నిర్ణయం- ప్రభుత్వం చెబుతున్నట్లు పాలనా వికేంద్రీకరణ, వివిధ ప్రాంతాల అభివృద్ధిలో భాగమా లేక ప్రభుత్వం చేసే భూదందాకి 'వికేంద్రీకరణ' అన్నది ఒక ముసుగు మాత్రమేనా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజాప్రయోజనాలకు కేంద్రంగా గల రాజధాని లేదా రాజధానుల్ని రూపకల్పన చేసే అవకాశం ప్రస్తుత ప్రభుత్వం చేతిలో ఉంది. కానీ ప్రభుత్వం ఆ చారిత్రక అవకాశాన్ని చేజార్చుకుంటోంది.

## ప్రపంచ చెప్పుల ఘోష !

జతలు, జతలుగా ఉండాల్సిన చెప్పులు
సైజుల తేడాలతో చెల్లాచెదురుగా
పడి ఉన్నాయి
ఎక్కడ చూసినా ఒక చెప్పే
రంగుల్లో తేడాలే కాని అన్నీ చెప్పులేగా
కొన్ని కొత్త చెప్పులు కూడా ఉన్నాయి
ఎంత వెదికినా జోడీ దొరకడం లేదు
వీళ్ళంతా ఏమయినట్టు !?

పోని ఇది గుడో, బడో, చర్చో, మజీద్
అనుకుందామంటే అదీ కాదు
అంతా మనుషులు తిరగాడే నేలే
ఒక చెప్పుతో నడక సాగుద్దా అంటే
అదీ కాదు!

దేహాలు అదృశ్యమై చెప్పులు
వదిలేసుంటారు, మరలా తిరిగొస్తే కదా?
వాళ్ళ చెప్పులు భద్రంగా గూట్లో
దాచుకొనేది, ప్రాణం వదిలేసి దేహంతో
వెళ్ళుంటే చెప్పులు వేసుకోవాలి కదా?
మర్చిపోయుంటారు కాబోలు
జీవం లేదు, ఉంటే ఒంటరి చెప్పు
జతకలిసేది జతలేకుండా జీవితం
గడిచేది ఎట్టా అని!

పాలిష్ లేదనో, తెగిపోయిందనో
రోడ్డుపట్టుకు తిరిగే ఆ మనుషులు లేరు
కుక్కలెత్తుకు పోతాయని ఎంత భద్రంగా
దాచుకునే వాళ్ళు! ఇప్పుడవి యజమాని
పాదాల కోసం పరితపిస్తున్నాయి!

వేలకు వేలు పెట్టి, కొని 'కాలు' కూడా దూర్చలేదు
వదిలిపెట్టి ఎటో వెళ్ళిపోయారు చెప్పులు
కొత్తవి కదా, ప్రాణంలా చూసుకొనే వారు
చెప్పులు మిగిలాయి ప్రాణం పోయింది

కొన్ని చెప్పులు కరుస్తుండేవి
కొన్ని సైజలు సరిపోక అవే ఇరికించుకొని
తిరిగేవారు, వారు ఇప్పుడేరి
చెప్పులున్నాయిగానీ మనుషులు?
అయినా బతికున్నప్పుడు
ఉచ్ఛ నీచాలు చెప్పుతో పోల్చేవారు
చెప్పు బతికే ఉంది మనుషులు కనబడటం లేదు

పసుపు పారాణి కూడా ఆరలేదు
చెప్పులు మరిచి పయనమయ్యారు
ప్రపంచమంతా మనుషులకంటే
ఇప్పుడు చెప్పులే ఎక్కువ
జతలేని చెప్పులు ఇంకా ఎక్కువ!

...ఎ

# కాంగ్రెస్ అనాదరణ-మోదీ ఆపన్నహస్తం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ జూలై 26న కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆరోగ్యమంత్రి మన్‌సుఖ్ మాండవీయ, ఆరోగ్య, న్యాయ, సామాజిక సంక్షేమ, విద్యా శాఖ కార్యదర్శులను సమావేశానికి పిలిచారు. వైద్యవిద్యలో అఖిల భారత కోటాలో వెనుకబడినవర్గాలకు రిజర్వేషన్ కల్పించే విషయాన్ని వెంటనే సమీక్షించాల్సిందిగా ఆదేశించారు. ఓబీసీలు ఈ మేరకు చేస్తున్న డిమాండ్ చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నది. కోర్టుల్లో కూడా అనేక కేసులు కొనసాగుతున్నాయి. ఓబీసీలతో పాటు ఆర్థికంగా బలహీనవర్గాలకు కూడా మెడికల్ సీట్లలో రిజర్వేషన్ కల్పించాల్సిందిగా ఆయన ఆదేశించారు. సరిగ్గా మూడు రోజుల తర్వాత జూలై 29న మెడికల్, డెంటల్ విద్యాకోర్సుల్లో ఓబీసీలకు 27 శాతం, ఆర్థికంగా బలహీనవర్గాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మోదీ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మెడికల్, డెంటల్ విద్యాకోర్సుల్లో అఖిల భారత కోటాలో ఎంబిబిఎస్ విద్యార్థులకు మొత్తం లభ్యమయ్యే కోర్సుల్లో 15శాతం మందికి, పీజీ సీట్లలో 50శాతం మందికి సీట్లు లభిస్తాయి. 2007 తర్వాత సుప్రీంకోర్టు తీర్పుతో ఈ సీట్లలో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించడం ప్రారంభించారు. కాని ఓబీసీల గురించి కానీ, ఆర్థికంగా వెనుకబడినవర్గాల గురించి కానీ ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదు. కానీ మోదీ ప్రభుత్వం ఓబీసీలకు రిజర్వేషన్ పట్ల అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ సానుకూల వైఖరితో ఉండడం మూలంగానే ఇవాళ అత్యంత కీలకమైన వైద్యవిద్యాకోర్సుల్లో ఓబీసీలకు 4వేల సీట్లు లభించేందుకు అవకాశం కలిగింది. ఓబీసీలంటే కాంగ్రెస్‌కు ఎప్పుడూ విలువ లేదు. ఓబీసీ వర్గానికి చెందిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ అగ్రవర్ణాలకు ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోంది. అనేకసార్లు ఆ పార్టీ అక్కసును కూడా ప్రకటించింది. 2014 ఎన్నికల ప్రచారంలో 'మోదీ నీచ జాతి రాజకీయాలు చేస్తున్నారని' కాంగ్రెస్ నేత ప్రియాంక వాద్రా విమర్శించారు. మోదీ ఇందుకు ఏమీ నొచ్చుకోలేదు. 'అవును నేను తక్కువ కులంలో జన్మించాను. కాని నేను సమైక్య భారతం నిర్మించేందుకే కల కన్నాను. మీరెన్నైనా నన్ను దూషించండి. నన్ను ఉరితీయండి. కాని కిందికులాలకు చెందిన సోదరులను అవమానపరచకండి. నేను సామాజికంగా వెనుకబడినవర్గం నుంచి వచ్చాను. అందువల్ల ఆ వర్గాల కోసం నేను అవలంభించే రాజకీయాలు తక్కువజాతి రాజకీయాలే అవుతాయి..' అని ఆయన స్పష్టం చేశారు. 'బహుశా అణగారినవర్గాల నిస్వార్థం, త్యాగాలు, సాహసాలే ఈ దేశం ఉన్నత స్థాయికి ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తాయన్న విషయం కొంతమందికి తెలియదు' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ ఎన్నికల్లో 283 సీట్లు సాధించి బిజెపి అధికారంలోకి వచ్చింది. 2017 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా మోదీ కులాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. 'నరేంద్రమోదీ తక్కువజాతికి చెందిన వ్యక్తి. అందుకే ఆయన నాగరికంగా వ్యవహరించడం లేదు..' అని ఒకప్పుడు రాజీవ్‌గాంధీ కుడిభుజం, కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ నిందించారు. పైగా 'గందీ నాలీకీ కీడా' (మురికి గుంటలో ఉండే పురుగు) అన్నారు. మోదీ జీవితచరిత్ర చదివిన వారెవరికైనా ఆయన కిందిజాతికి చెందిన ఓబీసీ వర్గాన్నుంచి వచ్చారని, వడ్ నగర్ అనే చిన్న రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుని జీవించే ఆయన తండ్రి ఎనిమిది మంది కుటుంబ సభ్యులతో కిటికీలు, నల్లా సదుపాయం కూడా లేని చిన్న ఇంట్లో నివసించేవారని తెలుసు. అలాంటి వ్యక్తిని అవమానించిన కాంగ్రెస్‌ను ఓబీసీలు ఎందుకు ఆదరిస్తారు? నాడు కాంగ్రెస్ అవమానకర భాషను గుజరాతీ ప్రజలు తీవ్రంగా తిరస్కరించి మరోసారి బీజేపీకి ఘనవిజయాన్ని సమకూర్చారు. 2017లో కాంగ్రెస్‌లో చేతులు కలిపిన గుజరాత్ ఓబీసీ నేత అల్పేష్ థాకూర్ 2019 ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో అన్ని పదవులకూ రాజీనామా చేసి భారతీయ జనతాపార్టీలో చేరారు. ఓబీసీ, ఎస్సి, ఎస్టీలను ఐక్యం చేసేందుకు ఏక్తా మంచ్‌ను ఏర్పాటు చేసిన అల్పేష్ థాకూర్ కాంగ్రెస్ పార్టీ తనను, తన వర్గీయులను ఘోరంగా అవమానించి నమ్మకద్రోహం చేసిందని విమర్శించారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు కాంగ్రెస్ లో అవమానం తప్ప వంేం విం మిగిలింది? ఇవాళ భారతీయ జనతాపార్టీకి చెందిన ముఖ్యమంత్రుల్లో అత్యధికులు ఓబీసీలు కాగా, బిజెపి శాసనసభ్యులు, ఎంపీలలో అత్యధికులు అదే వర్గానికి చెందినవారు. 113 మంది ఓబీసీలు బిజెపి తరపున లోక్‌సభకు ఎన్నికయ్యారు. అందుకే ప్రధానమంత్రి స్వయంగా తన మంత్రివర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా 27 మంది ఓబీసీలకు స్థానం కల్పించారు. సమాజంలో ఇప్పటికే అధికఫలితాలు అనుభవిస్తున్న కొన్ని ఓబీసీ వర్గాలకే ప్రయోజనాలు పరిమితం కాకుండా చూసేందుకు భారతీయ జనతాపార్టీ కుర్మీ, కుశావహా, లోధీ, కొయిరీ వంటి వంటి చిన్న యాదవేతర బీసీలను ప్రోత్సహించడం ప్రారంభించింది. ఇలాంటి ఉపవర్గాలను గుర్తించి వారికి అధిక ప్రయోజనాలు దక్కేలా చేసేందుకు రాజ్యాంగంలోని 340వ అధికరణ కింద రాజ్యాంగసవరణ చేసి కమిషన్ వేసింది కూడా మోదీ ప్రభుత్వమే. అంతేకాదు, ఓబీసీల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఏర్పర్చిన వెనుకబడిన వర్గాల జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించింది భారతీయ జనతాపార్టీ సర్కారే. ఈ కమిషన్‌కు సివిల్‌కోర్టు అధికారాలు కల్పించారు. బీసీల ప్రయోజనాలను దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకోవడమే కాక, వారి పరిస్థితులను అధ్యయనం చేసి వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి సిఫారసులు చేసే అధికారం కూడా కమిషన్‌కు ఉన్నది. ప్రపంచంలో అతి పెద్ద రాజకీయపార్టీ అయిన బిజెపిలో చేరిన 18 కోట్ల మందిలో అత్యధికులు ఈ వర్గాలకు చెందిన వారే కాగా దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఆ రాష్ట్రంలో ఓబీసీలకు, ఇతర నిమ్నవర్గాలకు బిజెపి అత్యధికసీట్లు కేటాయిస్తోంది. కేంద్ర మంత్రివర్గంలోనే కాదు, రాష్ట్రాల్లో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, గవర్నర్లుగా కూడా బిజెపి వెనుకబడిన వర్గాల వారికి ప్రాధాన్యం కల్పించింది. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్రా స్కీమ్, ఉజ్జ్వల, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక పథకాల్లో ఓబీసీలు, ఇతర నిమ్నవర్గాలకే అధిక ప్రయోజనం లభిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సామాజిక సంక్షేమ పథకాలను సమీక్షించిన మోదీ 'జాతీయ వెనుకబడిన వర్గాల అభివృద్ధి సంస్థ' వంటి అనేక సంస్థల పనితీరును మెరుగుపరిచారు. ఓబీసీలకు రుణాలు, ఉపకారవేతనాలు, హాస్టల్ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను గతంలో కంటే ఎన్నోరెట్లు ఎక్కువగా లభించేలా చూశారు. ఓబీసీల్లో నైపుణ్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. ఓబీసీలు, దళితులు, అణగారినవర్గాలకు బీజేపీ, మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రజలకు ఎప్పుడో తెలిసిపోయింది. కానీ పేద ప్రజలు, ముఖ్యంగా వెనుకబడిన, అణగారినవర్గాల శ్రేయస్సే తన లక్ష్యంగా పనిచేస్తున్న మోదీని ఎదుర్కోవడం తమకు సులభం కాదని ఎన్ని పరాజయాల తర్వాతనైనా ప్రతిపక్షాలకు అర్థం కాకపోవడం విడ్డూరం. తాము అధికారంలో ఉన్నంతకాలం అగ్రవర్ణాలకు, భూస్వాములకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు, బడా వ్యాపారులకు ఊడిగం చేసిన కాంగ్రెస్‌కు ఇంకా బిజెపి అగ్రవర్ణాల పార్టీగానే కనిపిస్తున్నదంటే ఆ పార్టీని కళ్ళున్న కబోదిగా అభివర్ణించాలి.



# గుర్తు తెలియని మహిళ మృతదేహం.. స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ



ఒంగోలు ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: గుర్తుతెలియని మహిళ మృతదేహం యొక్క నేర స్థలమును స్వయంగా పరిశీలించి, మహిళా పోలీస్ లకు నేర స్థలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్ పరిధి లో అక్కాయిపాలెం పంచాయతీ పరిధి లో అబ్దుల్ కలాం కాలనీ నందు నిర్మాణంలో ఉన్న ఒక ఇంట్లో గుర్తుతెలియని 40-45 సంవత్సరాల వయసుగల మహిళ మృతదేహం స్థానిక పోలీస్ లు గుర్తించటం జరిగింది. మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ స్వయంగా నేర స్థలమున కు చేరుకొని, నేర స్థలమును క్షుణ్ణంగా పరిశీలించి, సాక్ష్యాధారాలను, ఆ చుట్టుపక్కల ప్రాంతాలను తనిఖీ చేసి, చుట్టుపక్కల వారిని, ఆ మహిళ కు సంబంధించిన వివరాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ నేరం జరగడానికి గల కారణాలు గురించి, తగిన సాక్ష్యాధారాలను సేకరించి, ఏ విధంగా కేసును త్వరగా చేదించగలమో పోలీస్ అధికారులకు తగిన సూచనలు తెలియచేసినారు. అనంతరం ఈపురపాలెం పోలీస్ స్టేషన్ పరిధి లో మహిళా పోలీసులను నేర స్థలమునకు తీసుకొని వెళ్ళి, ఎస్పీ స్వయంగా నేర స్థలము యొక్క సాక్ష్యాధారాలను చెదిరిపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని వారికి వివరించారు. అదేవిధంగా ముఖ్యమైన, తీవ్రమైన కేసుల్లో గుర్తుంచుకోవలసిన విషయాలు గురించి, ఆ నేర స్థలములోకి ఎవరు ప్రవేశించకుండా, ఏవస్తువులు తాకకుండా మరియు సాక్ష్యాధారాలు చెదిరిపోకుండా తీసుకోవలసిన పలుజాగ్రత్తల గురించి వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా నేరస్థలమును సంరక్షించడం మహిళా పోలీసుల ముఖ్యమైన విధి అని వారికి తెలిపారు. అనంతరం నేర స్థలం లో క్షేత్రస్థాయి లో వారికి అనుభవం వచ్చేలా వాస్తవమైన నేరస్థలము వారికి చూపించి, వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా శవపంచనామా మరియు పోస్ట్ మార్టం మీద కూడా వారికి అవగాహన కల్పించారు. మహిళా పోలీస్ లతో ఎస్పీ దిశ యాప్ పై ప్రతి మహిళకు అవగాహన వచ్చేలా చర్యలు చేపట్టాలని, ఇంటింటికీ వెళ్లి మహిళల ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసేలా చూడాలని తెలియచేసినారు. మీ పరిధిలో ఉన్న చెడు ప్రవర్తన గల వ్యక్తుల వివరాలు, భౌగోళిక పరిస్థితులు, నేరాలు జరిగే ప్రాంతాలు గురించి మరియు తదితర విషయాల పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాచారమును ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులకు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డి.ఎస్.పి బి.మరియాదాసు , చీరాల డిఎస్పీ పి.శ్రీకాంత్ , చీరాల రూరల్ సిఐ రోశయ్య , ఈపురపాలెం ఎస్సై యస్. సుబ్బారావు మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొనారు.



## ఆర్.ఎమ్.పిలను ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

జగ్గయ్యపేట3ఆగష్టు(ప్రజాపాలన)గత వారం రోజు లుగా వైరల్ జ్వరములతో ఇబ్బందులు పడు చున్న తక్కెళ్లపాడు గ్రామమును ఈ రోజు జిల్లా మెడికల్ మ రియు వైద్య అధికారిణి,మండల తహసిల్దార్ ఆర్. రామకృష్ణ, మండల అభివృద్ధి అధికారి జయచంద్ర గాంధీ, సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించి ఆగ్రామములో అన్ని సౌకర్యములతో వైరల్ ఫీవర్స్ తగ్గేవరకు బూచవరం విద్య అధికారిణి డా.స్రవంతి ,డా. నాగరాణి ల నిరంతర పర్యవేక్షణలో మెడికల్ కాంప్ ఏర్పాటు చేసి గ్రామములో పూర్తిస్థాయిలో జ ర్వములను అదుపునకు నిర్ణయం తీసుకొనియున్నా రు. ఈ సందర్భమున డిఎమ్ హెచ్ ఓమాట్లాడుచు ప్ర జలు వాలంటీర్లకు,విద్య సిబ్బందికి సహకరించి అనా రోగ్యమునకు సంబంధంచి పూర్తి సమాచారం ఇచ్చి సకాలంలో వైద్యం చేయించుకొనవలెనని అంతేగాని ఆర్.ఎమ్.పిలను ఆశ్రయించి ప్రాణములమీదకు తె చుకొనవద్దని సూచించియున్నారు. తహసిల్దార్ మ రియు యండివో మాట్లాడుచూ గ్రామములో పారిశు ధ్యానికి, దోమలనిర్మూలనుకు అధికప్రధాన్యమివ్వల ని మురుగు కాలువలను నిరంతరం శుభ్రపరచచూ నిరంతరం బ్లీ చింగ్ చేయంచాలని అన్నిశాఖల అధికా రులు పరస్పరం సహకరించుకొని జ్వరముల అదు పునకు సహకరించాలనికోరియున్నారు. కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీసుబ్బారావు,గ్రామసర్పంచ్ ,వార్డు మెంబర్లు, రెవిన్యూ,వైద్య, పంచాయతి సిబ్బం ది ప్రజలు పాల్గొనియున్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..

గన్నవరం,ఆగష్టు3 ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను స్థానిక శాసనసభ్యులు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చేతులు మీదుగా అందజేశారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంకు చెందిన దొడ్ల విజయరావుకు 20 వేలు, పొట్టిపాడుకు చెందిన బోనం మంగతాయారుకు 25 వేలు, తరిగొప్పులకు చెందిన పసుపులేటి నాగరాజుకు 23 వేలు, ఉంగుటూరుకు చెందిన పూసపాటి కొండలరావుకు 7 వేలు, గన్నవరంకు చెందిన తిరివీది నీలిమకు 21 వేలు,దేసబోయిన సరస్వతికి 23 వేలు, చిక్కవరంకు చెందిన దేవరపల్లి కోటేశ్వరమ్మ కు 30 వేలు, వీరపనేనిగూడెంకు చెందిన మెట్లపల్లి జమలమ్మకు 12 వేలు,బాపులపాడు కు చెందిన కలపాల నీలిమ 18,500, వీరవల్లికి చెందిన తెంటు శివ కామేశ్వరికి 11 వేలు,విజయవాడ రూరల్ మండలం నున్నకి చెందిన ముల్లంగి సుధారాణికి 20 వేలు, రామవరప్పాడుకు చెందిన కోన శంకరరావు 14 వేలు, ప్రసాదంపాడు కు చెందిన కొనగిరి జగన్ కు 10 వేల రూపాయలు మొత్తం 2 లక్షల 34 వేల 500 రూపాయల చెక్కులు అందజేశారు.సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే వంశీకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తోట వెంకయ్య,అనగాని రవి,ఎండి గౌసాని,నక్కా గాంధీ,యర్రంశెట్టి రామాంజనేయులు, కొమ్మరాజు సుధీర్,జలసూత్రం రామ్మోహన్,,గోపిశెట్టి వీరాస్వామి,గూడవల్లి సుధాకర్,కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలను ప్రశ్నించడమే తప్పా

**మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



చందర్లపాడు3ఆగస్టుప్రజాపాలన:మాజీమంత్రిదేవినేనిఉమామహేశ్వరరావు అక్రమ అరెస్టును ఖండిస్తూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మాజీ శాసనసభ్యురా లు శ్రీమతి తంగిరాల సౌమ్యకి తెలుగుదేశం పార్టీ జా తీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) నిమ్మరసం అందజేసి దీక్ష విర



మింపచేయడం జరిగినది అనంతరం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),సౌమ్య మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ నాయకులకు నిరసన తెలియజేసే అవకాశము ఇవ్వ రు, వాస్తవాలను సోషల్ మీడియా ద్వారా తెలి యజేయకూడదుఆ విధంగా చేస్తే అక్రమ కేసులు, అ రెస్టు లు చేస్తారుదేవినేని ఉమామహేశ్వరరావు అక్ర మ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## మనోహర్ నాయుడు ని కలసిన సుబాని



గుంటూరు, ఆగస్టు 03 ప్రజా పాలన ప్రతినిధి: గుంటూరు నగర మేయర్ కావటి.మనోహర్ నాయుడు నీ పొన్నూరు వైసీపీ మైనారిటీ నాయకుడు సుబాని కలిశారు.మంగళవారం పొన్నూరు వీరాంజనేయ స్వామి దేవాలయ దర్శనార్థం పొన్నూరు విచ్చేసిన మనోహర్ నాయుడుకు సుబాని సాదరంగా ఆహ్వానించారు.మర్యాదపూర్వకంగా పూల బొకే అందిచారు.ఆయనతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు, నాగసూరి ప్రతాప్ ,యనాది రావు తదితరులు పాల్గొన్నారు

## టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో కరోన కట్టడి చర్యలు



వేటపాలెం, ఆగష్టు 3 (ప్రజాపాలన ప్రతినిధి): పెరుగుతున్న కరోన కేసులు, థర్డ్ వేవ్ దృష్ట్యా మండల టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో కరోన కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు కోవిడ్ ఇన్సిడెంట్ కమాండర్, తహశీల్దార్ కె సంధ్యశ్రీ అన్నారు. మంగళవారం మండల కార్యాలయ ఆవరణలోని ఐసిడిఎస్ సమావేశ మందిరంలో జరిగిన అవగాహన సదస్సులో తహసీల్దార్ అనవసరంగా రోడ్లపై మాస్క్ లేకుండా తిరిగే వారి నుంచి అపరాద రుసుము వసూలు చేయడం జరుగుతుందన్నారు. కరోన పాజిటివ్ వచ్చిన వాళ్ళు స్వీయ నిర్బంధంలో ఉండి కరోన కట్టడికి సహకరించాలన్నారు. మాట్లాడారు.పంచాయతి కార్యదర్శులకు, విఆర్ఓ, ఎఎన్ఎం, మహిళా పోలీసులకు మండల టాస్క్ ఫోర్స్ కమిటి ఆధ్వర్యంలో ప్రజల్లో థర్డ్ వేవ్ పట్ల అవగాహనా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె. నేతాజీ, డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా పోలీసులు




గన్నవరం, ఆగస్టు3(ప్రజాపాలన ప్రతినిధి: గన్నవరం మండలంలో ఒంటరిగా నివసిస్తున్న వృధ్ధులు వివరాలు సేకరించి వారి రక్షణకు గన్నవరం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా , గన్నవరం సిఐ కోమాకుల శివాజీ, వృద్ధుల ఇండ్లు సందర్శించడం జరిగింది.. గ్రామాల వారీగా ఒంటరి వృద్ధుల వివరాలు సేకరించి, వాటిని సంబంధిత పగలు మరియు రాత్రి బీట్ పుస్తకాలలో నమోదు చేసి,. బీట్ కానిస్టేబుళ్లు విధిగా వారిని పలకరించి ధైర్యం చెప్పే విధంగా ఏర్పాటు చేసారు. రాత్రి పూట బీట్ కానిస్టేబుళ్ళు వీరి ఇండ్ల పరిసర ప్రాంతాలు క్షుణ్ణంగా పరిశీలిస్తూ తిరిగే విధంగా బీట్ వ్యవస్థ ను పువర్ వ్యవస్థీకరించడం జరిగింది. ఇదే కాకుండా, గ్రామ వాలంటీర్లు, మహిళా పోలీసులు, దిశ కానిస్టేబుల్ కూడా వీరి ఇండ్లను సందర్శించి రావడం జరుగుతుంది. వీరి ఇంటి వద్ద పాయింట్ బుక్స్ పెట్టి, వారి ఇంటిని సంధర్శించినట్లుగా సంతకం చేయడం జరుగుతుంది. మరియూ వృద్ధులకు అత్యవసర పరిస్థితుల్లో ఎవరెవరికి ససమాచారం అందించాలి, పోలీసు.స్టేషన్, సిఐ ఎస్ఐ , దిశ పిసి, మహిళా పోలీసు, వాలంటీర్ల ఫోన్ నెంబర్లు వీరికి ఇచ్చి . 100 122 నెంబర్ల వాడకం పై అవగాహన కల్పించడం జరిగింది. దీనిద్వారా వారికి వ్యవస్థ మీద నమ్మకం, భరోసా కల్పించడం జరుగుతుందని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ తెలియచేసారు.

## జర్నలిస్టుల సంక్షేమమే.. జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ లక్ష్యం

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం పాటు పడుతుందని జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం రిజిస్టర్ నం 139/2021 తెలుగు రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.మంగళవారం లబ్బీపేట వై వి రావు హాస్పిటల్ వద్ద కార్యలయంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విజయవాడలో జర్నలిస్ట్ ల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు.నేడు ఒక సంఘంగా ఏర్పడి యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్క జర్నలిస్టులకు ఏటువంటి కష్టం వచ్చిన జర్నలిస్ట్ మిత్రులు అండగా నిలబడతారని అన్నారు.జర్నలిస్టులు ఎండనక వాననక రేయి అనక పగలనక ప్రజా సమస్యలపై పరుగులు పెడుతున్నారని వారికి ఏమైనా అయితే వారి మానవా వాళ్ళని వదిలి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబాలకు ఎటువంటి సహాయం లభించడం లేదని అన్నారు. సమాజ రక్షణ వ్యవస్థ అయిన జర్నలిస్ట్ వ్యవస్థకు రక్షణ లేకుండా పోయిందని సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమ సంరక్షణకై సంఘం ఏర్పడడం జరిగిందని సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు.తక్షణమే కరోనా మహమ్మారి వలన మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.అక్రిడేషన్లతో సంభందం లేకుండా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కమిటీ కోరారు. జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎ.వి.వి.శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులుగా అబ్దుల్ ఆలిమ్,బోకినాల నాని,సంఘ ప్రధాన కార్యదర్శిగా పాలూరి రమేష్ రెడ్డి,కార్యదర్శులుగా కోరటాపు.శ్యామ్,వేల్పుల ప్రశాంత్,కోశాధికారిగా వి.శ్రీనివాస్ యాదవ్,సహయ కోశాధికారులుగా కాకర్ల నరహరి,షేక్ నాగూర్ మస్తాన్,ఎగ్జిక్యూటివ్ నెంబర్ లగా అద్దంకి సునీల్,కుంభా ఆదినారాయణ లు సంక్షేమ సంఘ కమిటీగా ఏర్పడడం జరిగిందని సమావేశంలో ప్రకటించారు.



# పెరుగుతున్న జ్వర పీడితులు



కంచికచర్ల, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలో కరోనాతో పాటు ఇతర వ్యాధులూ చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. వర్షాలు ప్రారంభం కావడంతో వాతావరణ మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారి సంఖ్య పెరుగుతోంది. కొవిడ్ లక్షణాలు కూడా ఇదే తరహాలో ఉండటంతో బాధితులు అయోమయానికి గురవుతున్నారు. ప్రధానంగా పిల్లల ఆసుపత్రుల్లో ఓపీలు పెరిగాయి. చిన్నపాటి జ్వరం, దగ్గు, విరేచనాలు వంటివి వచ్చినా ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. మూడో దశ కొవిడ్‌లో పిల్లలపై ప్రభావం ఉంటుందనే అంచనాల నేపథ్యంలో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఆ దశ ఇంకా రాలేదని, ప్రజలు ఆందోళన చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. చాలా మందిలో ప్లేట్‌లెట్స్ ఆకస్మికంగా తగ్గిపోతున్నాయి. రోజుకు రెండు, మూడు కేసులు ఈ తరహావి ఉంటున్నాయని, కొందరిలో ప్లేట్‌లెట్స్ 20 నుంచి 30 వేలకు తగ్గిపోతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. 20 వేల కంటే తక్కువగా ఉంటే ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సి ఉంటుంది. డెంగీ లక్షణాలు గమనించి వెంటనే వైద్యున్ని సంప్రందించి నిర్ధారించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. డెంగీ కేసులు ఎక్కువగా యువతలో చూస్తున్నట్లు వైద్యులు చెప్పారు. ఆస్పత్రికి వచ్చే డెంగీ కేసులలో ప్రధానంగా 20 నుంచి 40 ఏళ్ల లోపువారే ఎక్కువగా ఉంటున్నారు. రోగిని కుట్టిన దోమతో మొదలుప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో డెంగీ కేసులు పెరుగుతున్నాయి. డెంగీ రోగిని మంచి దోమ కుట్టిన తరువాత ఆ వైరస్ దానిలోకి ప్రవేశిస్తుంది. తిరిగి ఆ దోమ ఆరోగ్యవంతులపై దాడి చేస్తుండడంతో వారికి డెంగీ ప్రబలుతుంది. సీజనల్ వ్యాధులిలాసీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి. కొవిడ్ లక్షణాల లో ప్రధానంగా గొంతునొప్పి, రోజుల తరబడి తగ్గని జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి, శ్వాస తీసుకోవడం ఇబ్బంది ఉంటుంది. సాధారణ జలుబు, జ్వరం, దగ్గు వంటివి మందులు వాడగానే రెండు, మూడు రోజుల్లో తగ్గిపోతాయి. సమస్యను గుర్తించాలంటే పరీక్షలు తప్పనిసరి. డెంగీలో ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరం వస్తుంది. శరీరంపై చిన్నపాటి దద్దుర్లు వస్తాయి. కొందరిలో చిగుళ్లు, ముక్కు నుంచి రక్తస్రావం కూడా ఉంటుంది. అజాగ్రత్త వద్దు. కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారిని డాక్టర్ దీప్తిచూచించారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పరిటాల గొట్టుముక్కల కంచికచర్ల ప్రాంతాల్లో జ్వరాలు ఎక్కువగా ఇటీవల డెంగ్యూ హైఫివర్ కేసుల కూడా నమోదయ్యాయి. సీజనల్ వ్యాధుల లక్షణాలు కరోనా లక్షణాలతో పోలి ఉంటాయి కానీ ఎవరు అధైర్య పడవద్దు. కరోనాతోపాటు డెంగ్యూ,వైరల్ జ్వరాలు పరీక్షల అనంతరం మాత్రమే నిర్ధారించుకోవాలి. పగలు దోమ కుట్టదనే భావనతో ఉండకూడదు. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా పగటి పూట శరీరం పూర్తిగా కవర్ అయ్యేలా దుస్తులు ధరించాలి. రాత్రి పూట పడుకునే ముందు దోమ తెరను కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలి. వంటగదిలో పడేసే అన్నం, కూరలు, చెత్తను ఓపెన్‌గా పెట్టొద్దు. పండ్ల తొక్కలను ఇంటి పరిసర ప్రాంతంలో పెట్టొద్దు. ఫ్లవర్‌వాజ్, ఎయిర్ కూలర్ నీళ్లను నిత్యం మార్చాలి. నీటి తొట్టెలుఇంటిపై ఉండే ట్యాంకులపై మూతలు పెట్టాలి. జ్వరంతో కూడిన లక్షణాలు కనిపించినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలన్నారు

## జేఎన్టీయూ కాకినాడ రిజిస్ట్రార్ ఆకస్మిక మృతి పై సెయింట్ ఆన్స్ లో సంతాప సభ



వేటపాలెం, ఆగష్టు3 (ప్రజాపాలన ప్రతినిధి): జేఎన్టీయూ కాకినాడ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ సత్యనారాయణ ఆకస్మిక మృతి పై సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రొ? సి. హెచ్ సత్యనారాయణ ఆంధ్రా యూనివర్సిటి, జె.యన్.టి.యు హైదరాబాద్ లలో విద్యాభ్యాసము గావించి, జె.యన్.టి.యు కాకినాడ రిజిస్ట్రార్ గా 20 నెలల పాటు సేవలను అందించారన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన కృష్ణా జిల్లా ఎకొండూరు మండలంలోని కనుపాడు గ్రామానికి చెందిన వారన్నారు. సోమవారం తేదీ 2.8.2021న కాకినాడలో గుండె పోటుతో ఆయన ఆకస్మికముగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసిందన్నారు. ఈ సందర్భముగా కళాశాలలో సంతాప సభ ఏర్పాటు చేసి నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణరావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు, ఫార్మసి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి నాగేశ్వర రావు, మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, పిడి అన్నం శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా కోట



మునిపల్లె , ఆగస్టు03 ప్రజాపాలన ప్రతినిధి:మునిపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా కోట శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు ముగ్గురు సభ్యుల కమిటికి చైర్మన్ గా నియామకం జరిగిందని కోట శ్రీనివాసరావు తెలిపారు. సభ్యులను నియమించడం జరిగింది. త్రి మెంబరు కమిటీ లో చైర్ పర్సన్ గా కోట శ్రీనివాసరావు,ఇతర సభ్యులుగా కాలింత సుబ్బారావు శాఖ మూరి సహదేవుడు స్వీకారం చేయుట జరిగింది.

## సచివాలయాల నిర్మాణం పై వచ్చిన ఫిర్యాదు విచారణ



వేటపాలెం, ఆగష్టు3 (ప్రజాపాలన ప్రతినిధి): సచివాలయాల నిర్మాణాలపై తహసిల్దారు కె. సంధ్యశ్రీ మంగళవారం దృష్టి సారించారు. ఈ సందర్భంగా కొత్తపేట, పందిళ్లపల్లి సచివాలయాలకు స్థల కేటాయింపులపై ఆమె స్థల పరిశీలన చేశారు. అనంతరం చల్లారెడ్డిపాలెం పంచాయితీ పరిధిలోని జబ్బార్ కాలనిలో నిర్మాణంలో ఉన్న సచివాలయంపై వచ్చిన ఫిర్యాదును అక్కడికక్కడ విచారణ జరిపి సమస్యను పరిష్కరించారు. సచివాలయ నిర్మాణాలను పంచాయితీ రాజ్ డి.ఇ. శేషయ్య తో ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు టి. శ్రీనివాసరావు, పంచాయితీరాజ్ ఏఇ నాగేంద్రరావు, పంచాయితీ కార్యదర్శి హైందవి, విఆర్వో సి. హెచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైయాష్ ఇబ్బందులు తొలగించండి -బాధిత కుటుంబ సభ్యులు



ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి: ఖిల్లా రోడ్డులో లారీలు నిలిపివేసి ఆందోళన ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ ఫ్లై యాష్ పాండ్ నుంచి యాష్ రవాణాను నిలిపివేయాలని కోరుతూ నివాసితులు మంగళవారం ఖిల్లా రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. రహదారికి అడ్డంగా దుంగలు వేసి బూడిద రవాణా లారీల రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఫ్లైయాష్ వల్ల కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. లారీల రాకపోకల వల్ల ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై బూడిద గాలిలోకి ఎగరకుండా కనీసం నీరు చల్లడం లేదన్నారు. ఎన్టీటీపీఎస్ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నామని గతంలో ఎన్నిసార్లు అధికారులకు తెలియపరిచినా తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు తప్ప, శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయడం లేదని విమర్శించారు. ఫ్లై యాష్ లారీల వల్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, ఇటీవల లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడని చెప్పారు. ఖిల్లా రోడ్డులో రాకపోకలు నిలిపివేసి యాష్ పాండ్ నుంచి జూపూడి రోడ్డువైపు మళ్లించాలని డిమాండ్ చేశారు. సుమారు నాలుగు గంటల పాటు కొనసాగిన ఆందోళనతో రోడ్డు పొడవునా ఫ్లై యాష్ లారీలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, ఎన్టీటీపీఎస్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. కొద్దిసేపు ఎన్టీటీపీఎస్ పోలీస్ సిబ్బంది, ఇంజనీర్లపై ఆందోళనకారులపై ఆగ్రహం వెలిబుచ్చారు. గతంలో రెండు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఏడాది గడిచినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీఫ్ ఇంజనీర్ వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఎన్టీటీపీఎస్ డీఎస్పీ, స్థానిక సీఐ శ్రీధర్ కుమార్ జోక్యం చేసుకొని ఆందోళనకారులకు సర్ది చెప్పారు. ఫ్లై యాష్ వల్ల తాత్కాలిక ఇబ్బందులు తొలగేందుకు రహదారిపై నిత్యం నీరు చల్లిస్తామని, లారీలను దారి మళ్లించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సీఐ హామీ మేరకు బాధితులు ఆందోళన విరమించారు.

## విశాఖ ఉక్కుప్రైవేటీకరణ పై ఉద్యమం తప్పనిసరి



విశాఖ, ఆగస్టు03 ప్రజాపాలన ప్రతినిధి పొన్నూరు: విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఉక్కు కర్మాగార కార్మికులు ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు మద్దతుగా పొన్నూరులో మంగళవారం స్థానిక గుంటూరు బస్టాండ్ వద్ద అఖిలపక్ష కమిటీ నాయకులు దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సీపీఐ ఎం ఎల్ నాయకులు గోగినేని పరశు రామయ్య ప్రారంభించారు. సీనియర్ అడ్వకేట్ షేక్.బాజి సాహెబ్ దీక్ష నుద్దేశించి మాట్లాడుతూ అమృతరావు ఆమరణ దీక్షకు మద్దతుగా32 మంది బలి దానంతో, మరియు52మంది ఉభయ కమ్యూనిస్టుపార్టీ ల ఎమ్మెల్యేలు 15మందిఇతర ఎమ్మెల్యే లు రాజీనామాలు చేసి పోరాడిన ఫలితంగా విశాఖఉక్కు కర్మాగారం వచ్చినదని, దానిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ నాయకులు జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉక్కు కర్మాగారము మద్రాస్ రాష్ట్రం, లేదా కర్ణాటకకు ఇవ్వాలని ఆయా రాష్ట్రాల వారు అడుగుతున్న సందర్భాల్లో ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మన రాష్ట్రానికే కేటాయించి ఉక్కు కర్మాగారం నిర్మించారని అన్నారు. కానీ ఈనాడు కేంద్రంలో అధికారంలోఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం ఉక్కు కర్మాగారం ను ప్రైవేటీకరణ చేయటానికి సిద్ధంగా ఉన్న దని ఈవిధాన్నాని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పెట్రోల్ డీజిల్ ధరలు పెంచటం దారుణమన్నారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నాయకులు అక్కిదాసు జోసెఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు ను ప్రైవేటీకరణ చేయటమే పనిగా పెట్టుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధిచెప్పే రోజూ ఎంతో దూరం లేదన్నారు. మనరాష్ట్రంలో బీజేపీ రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్న దన్నారు. వారికి నిజమైన దేశ భక్తి వుంటే ప్రభుత్వ రంగ సంస్థలు ను కాపాడుకునే ప్రయత్నం చేయాలి అన్నారు. ఈకార్యక్రమంలో బి. బాబురావు, వెంకటేశ్వర్లు, హుస్సేన్ తదితరుల పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

### గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 1 వ డివిజన్ లోని షిరిడీసాయి నగర్, ప్రశాంత్ నగర్ లలో కార్పొరేటర్ శ్రీమతి ఉద్ధంటి సునీత సురేష్ గారితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ లో జరుగుతున్న ప్రగతి పనులను పరిశీలించారు. షిరిడీ సాయి నగర్ లో ఇటీవల నిర్మించిన రోడ్లను పరిశీలించిన ఆయన.. మిగిలిన లింక్ రోడ్లను కూడా త్వరలోనే పూర్తిచేయవలసిందిగా అధికారులకు సూచించారు. అనంతరం గడప గడపకు వెళ్లి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని.. పలుచోట్ల కొత్త వీధి దీపాలను అమర్చాలని సిబ్బందిని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యాలో డివిజన్ లోని చివరి కాలనీ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సదుపాయం కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు ప్రతి ఒక్క ఇంటికి అందే విధంగా పైపులైన్లను, మురుగు పారుదలకి సైడ్ కాల్వలను నిర్మించాలన్నారు. బుడమేరు కాలవలో పూడికతీతకు ఒక పడవను ప్రత్యేకంగా కేటాయించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలన్నారు. అనంతరం మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తుండటంతో.. ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. డివిజన్ లో గ్రామ సచివాలయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను.. డోర్ డెలివరీ చేయడం జరుగుతోందన్నారు. ఆగష్టు నెల క్యాలెండర్ లోని సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుడమేరుపై రెండు వంతెనలు మంజూరు అయ్యాయని.. త్వరలోనే పనులకు శంకుస్థాపనలు చేస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో డివిజన్ ను త్వరలోనే ఒక మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దుతామని మల్లాది విష్ణు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శివ, రమణి, సత్యవతి, అబ్దుల్లా, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి భేటీ



ఏలూరు ప్రజాపాలన ప్రతినిధి : తాడేపల్లి కార్యాలయంలో, ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారితో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ అబ్బయ్య చౌదరి గారు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాము చేసిన పలు విజ్ఞప్తులను స్వీకరించి ముఖ్యమంత్రి గారు చాలా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే శ్రీ అబ్బయ్య చౌదరి గారు తెలిపారు.

నియోజక వర్గ సర్వతోముఖ అభివృద్ధికి తోడ్పడే కింద పేర్కొన్న పనులకు, సి ఏం గారు సుముఖత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే గారు వెల్లడించారు:

1. జగన్నాధపురం ఎత్తిపోతల పథకం
2. పోణంగిపుంత ఎత్తిపోతల పథకం
3. కొల్లేరులో రీ సర్వే
4. బలివే వద్ద వంతెన
5. గుండెరు పై వంతెన
6. గృహ నిర్మాణం కొరకు గత ప్రభుత్వం పెట్టిన బకాయాల విడుదలతో పాటు, ఇప్పుడు ఇళ్ళు కట్టుకోవడానికి లబ్ధిదారులకు పూర్తి సహకారం
7 . కోటేశ్వర దుర్గాపూరం నుండి పైడిచింత పాడు వరకు మెరుగైన రోడ్డు నిర్మాణం
8 . వంగూరు నుండి కవ్వగుంట - గార్లమడుగు మీదుగా పెదవేగి వరకు వెడల్పైన రహదారి
9. గోపన్న పాలెం నుండి రామసింగవరం వరకు రోడ్డు నిర్మాణం
10 వివిధ పాఠశాలల అభివృద్ధికి సమృద్ధిగా నిధుల కేటాయింపు
11. కొత్త ఆలయాల నిర్మాణం మరియు ఇతర ఆలయాల అభివృద్ధికి నిధులు



ఇవే కాక, పార్టీ కోసం కష్ట పడిన ప్రతీ నాయకుడికి, కార్యకర్తకు సముచిత స్థాన కల్పిస్తామని ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే శ్రీ అబ్బయ్య చౌదరి గారు పేర్కొన్నారు. కోవిడ్ ప్రభావం తగ్గగానే, దెందులూరు నియోజకవర్గానికి వస్తానని కూడా సి ఏం గారు చెప్పినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ చైర్మన్ శ్రీ కొఠారు రామచంద్ర రావు గారు, వైఎస్సార్సీపీ పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి శ్రీ జానంపేట బాబు గారు మరియు పెదపాడు మండల కన్వీనర్ శ్రీ అప్పన ప్రసాద్ గారు పాల్గొన్నారు.

# రాష్ట్రం కష్టాల్లో ఉన్నా.. మహిళలు కష్టపడకూడదని, పలు సంక్షేమ పథకాల అమలు

- వైసిపి యువనేత, కౌన్సిలర్ మించాల.సాంబశివరావు
- ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కరణం.బలరాం, వెంకటేష్ ల కృషి ప్రశంసనీయం




చీరాల(ఒంగోలు) ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే, ప్రత్యేకించి మహిళామణులకు చేయూతనందించేందుకు, ఎన్నో గొప్ప పథకాలను సంక్షేమపథకాలను ప్రవేశపెట్టిన ఘనత, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కే దక్కిందని, వైసిపి యువనేత, 19వవార్డు కౌన్సిలర్ మించాల.సాంబశివరావు అన్నారు.చీరాల నియోజకవర్గంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా, చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 19వ వార్డు కౌన్సిలర్ మించాల.సాంబశివరావు, వైస్ చైర్మన్ శిఖాకొల్లి రామసుబ్బులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలింతలకు సంబంధిత పోషక పదార్థాల కిట్టు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎన్.జగన్మోహన్ రెడ్డి మహిళామతల్లులకు, ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్నారని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా, మన రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలు ఇబ్బందులకు గురికాకూడదని ఎన్నో గొప్పపథకాలను ప్రవేశపెట్టారని వారు అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరాం ఆయన తనయుడు కరణం వెంకటేష్, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం అన్నారు. నిరంతరం నియోజకవర్గం మొత్తం పర్యటిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి వారు చూపిస్తున్న చొరవ, ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా, తక్షణమే స్పందించే వారి తత్వం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మామిడాల.రాములు, దాసరి శారద, చుక్క నాగలక్ష్మి, సీడీపీవో,సూపర్ వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## వ్యాధినిరోధకశక్తి తల్లిపాలతోనే సాధ్యం: పర్యవేక్షకురాలు సజ్జా పుష్పవల్లి

చీరాల(ఒంగోలు) :ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు అందజేస్తే, వ్యాధులు రాకుండా నిరోధించే శక్తి, ఆ బిడ్డకు తల్లి పాలు తీసుకోవడం వల్ల ఉంటుందని పర్యవేక్షకురాలు సజ్జా పుష్పవల్లి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా, చీరాల మండలం గవినివారిపాలెం పంచాయతీ, కోడ్ నెంబర్ 95 అంగన్వాడీ కేంద్రంలో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఆమె పాల్గొని బాలింతలకు,పలు సలహాలు సూచనలు అందజేశారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు అందజేస్తే, పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఎదుగుతారని వివరించారు. ముర్రు పాలలో సంపూర్ణ పోషక విలువలు ఉంటాయని చెప్పారు. తల్లి, బిడ్డ క్షేమంగా, ఆరోగ్యంగా ఉండేందుకు క్రమం తప్పకుండా, అంగన్ వాడి కేంద్రాలలో అందజేసే పోషకాహారం తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రసన్న, శివపార్వతి, మేరీవిజయకుమారి, మాణిక్యం, తిరుపతమ్మ, ఝాన్సీ, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి - తహశీల్దార్ చంద్రశేఖర్నాయుడు



ఘంటశాల, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: నాగార్జున సాగర్ నుంచి 3,58 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయటంతో శ్రీకాకుళంలో వరద ఉధృతిని తహశీల్దార్ చంద్రశేఖర్నాయుడు మంగళవారం పరిశీలించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలనీ, పశువల కాపరులు పవుగ్రాసానికి , గొర్రెలు, మేకల కాపరులు నదిలోనికి వెళ్ళరాదనీ, లోతట్టు ప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలనీ అధికారులకు తహశీల్దార్ సూచించారు. ఆయనతో పాటు ఈ.ఓ.పి.ఆర్డీ జి.కిషోర్, ఈ.ఓ. జయలక్ష్మి, వి.ఆర్వో రామదాసు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



చీరాల(ఒంగోలు) ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: : పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతిఇంట్లో కనీసం ఒకమొక్క నాటి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని, కోవిడ్ మూడవ వేవ్ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. కోవిడ్ మూడో వేవ్ గురించి అవగాహన కల్పిస్తూ, పచ్చని చీరాల-పరిశుభ్ర చీరాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో, జరిగిన ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వార్డులలో సమస్యలను గుర్తించేందుకు, చీరాల పురపాలక సంఘం 4వ వార్డు నందు మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, 4 వ వార్డ్ కౌన్సెలర్ గోలి జగదీష్, మునిసిపల్ కమీషనర్ సిహెచ్.మల్లేశ్వరరావు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విశ్వశాంతి స్కూల్ రోడ్లో,మార్జిన్ ఏంక్రోచ్మెంట్ ను తొలగించాలని, అదే విధంగా పాడైపోయిన రోడ్ కల్వర్ట్ను బాగుచేయాలని, మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఓల్డ్ ఫిష్ మార్కెట్ ను పరిశీలించటం, సెగ్రిగేషన్ లో భాగంగా ప్రతి ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే చెత్తను పురపాలక సంఘంవారి, పారిశుధ్య పని వారికీ తడిచెత్త-పొడిచెత్తను వేరు వేరు చేసి అందజేయాలని, సచివాలయ పరిధిలో అక్కడ నివసించుచున్న ప్రజలకు వివరించారు. ప్రతి ఇంట్లో ఒక మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణ కాపాడాలని, కోవిడ్ 3వ వేవ్ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (సి ఎల్ ఏ పి)లో భాగంగా, "పచ్చని చీరాల పరిశుభ్ర చీరాల" కు ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రజలను ఛైర్మన్, అధికారులు కోరారు.


## నెలలో 1, 3 బుధవారాలో ప్రత్యేక స్పందన - ఏ.ఓ. మురళీకృష్ణ



**ఘంటశాల,** ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రైతుల యొక్క సమస్యల సత్వర పరిష్కారానికి నెలలో మొదటి, మూడవ బుధవారాలలో రైతులతో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏ.ఓ. కె.మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఏ.ఓ. మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధశాఖలైన రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, హార్టీకల్చర్, విద్యుత్, నీటివనరుల(సాగునీరు) పట్టుపరిశ్రమ శాఖ అధికారులతో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించి సమస్యలను పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయంలో ఉ.10.00 నుంచి 12.00 వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు.రైతులకు ఏమైన సమస్యలున్నా అర్జీ రూపంలో ఆయా సంబంధిత అదికారులకు అందజేసి సత్వర పరిష్కారం పొందాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పర్చుకోవాలనీ ఏ.ఓ. మురళీకృష్ణ తెలిపారు.

# పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నూతన కమిటీ నియామకం









## పీలేరు నియోజకవర్గ కన్వీనర్ మరియు కోకన్వీనర్లు


పీలేరు, ప్రజా పాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రాజం పేట పార్లమెంట్ నియోజకవర్గ మరియు పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ,పీలేరు మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఏ బలరాం ప్రధానం బాధ్యతగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించి నారు. కమిటీ నియామకాల ప్రక్రియ లో కష్టపడి పనిచేసిన కార్యకర్తకు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ శ్రీ కే శివ భాగ్య రావు బహుజన అభినందనలు తెలియజేస్తూ ముందు ముందు కూడా అప్పగించిన బాధ్యతలలో విజయం సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని కార్యకర్తలకు హితవు పలికారు. మరియు ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేస్తూ కమిటీలలో నియమించబడిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ అప్పగించిన బాధ్యతలు నెరవేరుస్తూ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పీలేరు నియోజకవర్గ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సభ్యులను మీడియా ద్వారా పరిచయం చేయడం జరిగింది.

ఫ్పులే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) - పీలేరు నియోజకవర్గ కమిటీ...

1. కన్వీనర్ - ఎ.బలరాం - బిసి - క్షత్రియ.
2. కో కన్వీనర్ - పీ.మౌలా - మైనారిటీ.
3. కో కన్వీనర్ - గట్టప్ప - యస్.సి.
4. కో కన్వీనర్ - యస్.అమీరుల్లా - మైనారిటీ.
5. కో కన్వీనర్ - మహమ్మద్ నఫీస్ ఏ ఎన్టీఆర్ నఫీస్ - మైనారిటీ.
6. కో కన్వీనర్ - రామచంద్ర - బిసి - వంశ రాజులు.
7. కో కన్వీనర్ - బాబా ఫక్రుద్దీన్ - బిసి - ధ్మదేకుల.
8. కో కన్వీనర్ - శేఖర్ - బిసి - రజక.
9. కో కన్వీనర్ - మురళీ మెహన్ బిసి - రజక.
10. కో కన్వీనర్ - రమేష్ నాయక్ - యస్.టి.
11. కో కన్వీనర్ - రాజేష్ నాయక్ - యస్.టి.
12. కో కన్వీనర్ - మెహన్ - యస్.టి.
13. కో కన్వీనర్ - నాగేంద్ర బాబు - యస్.టి.
14. కో కన్వీనర్ - సుధాకర్ - యస్.సి - మాదిగ.
15. కో కన్వీనర్ - నరసింహులు - బిసి - బలిజ.
16. కో కన్వీనర్ - నాగభూషణం - బిసి - కురబ.
17. కో కన్వనర్ - రఘుపతి - బిసి - వడ్డెర.
18. కో కన్వీనర్ - మహేశ్వర్ - బిసి - కురబ.
19. కో కన్వీనర్ - జే.వీరభద్రయ్య - బిసి - జంగమ

ఫ్పులే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) - పీలేరు మండలం కమిటీ...

1. కన్వీనర్ - జీ.ప్రభాకర్ రాజు - బిసి - క్షత్రియ.
2. కో కన్వీనర్ - బి.రవి - క్రిస్టియన్.
3. కో కన్వీనర్ - బి.శివరాణి - ఎస్టి సమతకులం మహిళ.
4. కో కన్వీనర్ - యం.విజయ కుమారి - బిసి - జంగమ మహిళ.
5. కో కన్వీనర్ - బి.గోపి - ఎస్టి సమతకులం.
6. కో కన్వీనర్ - యస్.మహమ్మద్ రఫీ - మైనారిటీ
7. కో కన్వీనర్ - ద్వారకా - ఎస్సి - మాల





**పీలేరు మండల కన్వీనర్ మరియు కోకన్వీనర్లు**

## లబ్దిదారుల జాబితా ఫోస్టర్ను సక్రమంగా ప్రదర్శించాలి - యం.పి.డి.ఓ. సుబ్బారావు



**ఘంటశాల,** ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: లబ్దిదారుల జాబితా ఫోస్టర్లను సక్రమంగా ప్రదర్శించాలనీ యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు సచివాలయ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన దేవరకోట సచివాలయాన్ని యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యం.పి.డి.ఓ. మాట్లాడుతూ సచివాలయ ఇన్చార్జి, సర్వేలైన్ అదికారి, ఈ.ఓ.పి.ఆర్డీ జి.కిషోర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ.ఓ. సోమేశ్వరరావుకు లబ్దిదారుల ఫోస్టర్లను సరిచేసి సక్రమంగా ప్రదర్శించాలనీ ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు యం.పి.డి.ఓ. ఇచ్చారు. ఆయనతో పాటు జూనియర్ అసిస్టెంట్ వి. శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ వైసీపీలో వర్గపోరు



విశాఖ, ఆగస్టు 3 ప్రజాపాలన ప్రతినిధి: దక్షిణ నియోజకవర్గంలో వైసీపీ నేతల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. పోటాపోటీగా మీడియా సమావేశాలు పెట్టి మరీ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, ముగ్గురు వైసీపీ కార్పొరేటర్ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. తాజాగా ఎంవిడిఎం పాఠశాల వద్ద బడ్డీలు తొలగింపు ఘటనతో వీరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. సోమవారం మీడియా సమావేశం పెట్టి గణేష్ కుమార్ విమర్శలు చేస్తే.. ఈరోజు 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజులు మీడియా సమావేశం పెట్టి ఎమ్మెల్యే పై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాసుపల్లి గణేష్ కుమార్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నారని, ప్రభుత్వాని వ్యతిరేకంగా పని చేస్తున్నారని దీనిని ఎంపీ విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళతామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అయితే ఎమ్మెల్యే, కార్పొరేటర్ల వివాదంపై వైసీపీ అధిష్టానం ఇప్పటివరకు ఎటువంటి స్పందించలేదు. రానున్న రోజుల్లో ఈ వివాదాలు ఏ స్థాయిలోకి వెళ్తాయో వేచిచూడాల్సి ఉంది.

## బాహుబలి రైటర్ ఉపాధ్యాయుడి బయోపిక్



టాలీవుడ్ దర్శక ధీరుడు మాహిష్మతి రాజ్య సృష్టి కర్త రాజమౌళి గురించి తెలుగు సినీ అభిమానులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అంతలా ఆయన తన సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. కెరీర్ మొదలు పెట్టిన నాటి నుంచి అపజయం అన్నదే లేకుండా ముందుకు దూసుకుపోతున్నారు. ఇలా రాజమౌళి దిగ్విజయంగా తన జైత్ర యాత్రను కొనసాగిస్తున్నారంటే దానికి స్టోరీ రైటర్ రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ కూడా ఒక కారణం అని ఒప్పుకుని తీరాలి. అంతలా తన కథలతో విజయేంద్ర ప్రసాద్ మెస్మరైజ్ చేస్తుంటాడు. అందువల్లే భాష తో సంబంధం లేకుండా ఇండస్ట్రీ తో సంబంధం లేకుండా రాజమౌళి సినిమాలు హిట్లుగా నిలుస్తాయి.పాన్ ఇండియా హీరోల గురించి చూసి ఉంటాం... కానీ విజయేంద్ర ప్రసాద్ పాన్ ఇండియా రైటర్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగు లోనే కాకుండా అనేక భాషల సినిమాలకు కూడా ఆయన తన కలం మాయాజాలంతో హిట్ చేస్తుంటాడు. అందువల్ ఇండియా లో చాలా సక్సెస్ ఫుల్ స్టోరీ రైటర్ గా చలామణి అవుతున్నాడు. ప్రస్తుతం ఈ కథా రచయిత చేతిలో మూడు నాలుగు భారీ ప్రాజెక్టులున్నాయి. ఆర్ ఆర్ ఆర్ మూవీ తరువాత రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు చేయబోయే సినిమాకు కూడా విజయేంద్ర ప్రసాదే కథ అందిచనున్నారు. అంతే కాకుండా ఆయన రామాయణం లో సీత ఇతివృత్తం తో ఓ కథను కూడా సిద్ధం చేస్తున్నట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రకటించాడు.ఇవి మాత్రమే కాకుండా విజయేంద్ర ప్రసాద్ ఒక వెరైటీ బయోపిక్ కథను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రకు చెందిన ఉపాధ్యాయుడు రంజిత్ సింగ్ దిశాలేది అని సమాచారం. ఇంతకీ రంజిత్ సింగ్ దిశాలేలో అంతలా గొప్పతనం ఏముందని చాలా మందికి అనుమానం రావచ్చు. కానీ తాను చేసిన సమాజ సేవ గురించి తెలిస్తే ఎవరూ అలా అనరు. అంతలా తన సమాజ సేవతో ఆయన అభిమానం సంపాదించుకున్నాడు. విద్యా బోధనలో వినూత్న మార్పులు తీసుకురావడంతో పాటు పాఠశాల విద్యకు దూరమవుతున్న అనేక పేద విద్యార్థులు చదువుకునేలా చేసిన గొప్ప టీచర్ ఆయన. అంతే కాకుండా ఆయన ఒక పాఠశాలను నిర్మించేలా చేసి స్థానిక భాషల్లో పుస్తకాలు కూడా ముద్రింపజేశారు. అందువల్ల అనేక మంది పిల్లలకు చదువుకోవడం చాలా సులభమయింది.ఆయన ప్రపంచ వ్యాప్తంగా 124 దేశాల టీచర్లు పోటీ పడ్డ గ్లోబల్ టీచర్ అవార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. 12 వేల మంది పోటీ పడ్డ షార్ట్ ఫిలిం కంటెస్ట్ లో కూడా రంజిత్ సింగ్ కు అవార్డు రావడం విశేషం. కాగా ఇలా రంజిత్ జీవితంలోని ముఖ్య విషయాలతో బయోపిక్ ను తీసేందుకు కథను సిద్ధం చేస్తున్నట్లు విజయేంద్ర ప్రసాద్ ప్రకటించారు. కానీ ఈ మూవీలో హీరోగా ఎవరు చేస్తారు? దర్శకత్వం ఎవరు వహిస్తారనే విషయం మాత్రం ఆయన చెప్పకపోవడం గమనార్హం.

## త్వరలో తమిళ ప్రేక్షకులను అలరించనున్న బెంగళూరు భామ!



అల్లుడు అదుర్స్ భామ నభానటేష్ బాలీవుడ్ కండల వీరుడు హ్రితిక్
రో ష న్
న ర న న
ఒ క
వె బ్
సిరీస్ లో నటించే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వచ్చాయి. ఒక ఇంగ్లీష్ సిరీస్ దీనికి మాతృక అని దర్శక నిర్మాతలు నభానటేష్ వైపే మొగ్గు చూపుతున్నారని అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉందని తెలిసింది.గ్రీక్ గాడ్ గా పేరొందిన హీరో సరసన గోల్డెన్ ఛాన్స్ కొట్టేసిందని అందరూ అనుకుంటున్న వేళ నభానటేష్ మరో బంఫర్ ఆఫర్ చేజిక్కించుకున్నట్టు సమాచారం. ఒక పెద్ద నిర్మాణ సంస్థ రోపొందించే తమిళ సినిమా కోసం బెంగుళూరు భామని సంప్రదించినట్టు నభానటేష్ ఇందుకు అంగీకరించినట్టు సమాచారం.నభానటేష్ నటించే తొలి తమిళ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది. చిత్ర దర్శకుడి పేరు నటీనటులు సాంకేతిక బృందానికి సంబంధించిన ప్రకటన నిర్మాణ సంస్థ నుంచి వచ్చే అవకాశం ఉంది.ఓటీటీ లకి పెరిగిన ఆదరణ దృష్ట్యా ప్రముఖ తారలు కూడా వీటి వైపు అడుగులేస్తున్నారు. సమంత తమన్నా కాజల్ లాంటి తారలు ఓటీటీల్లో కూడా తమ సత్తా చాటి అందరి చేతా ప్రసంశలు అందుకున్నారు. నభా కూడా ఆ జాబితాలో చేరుతుందో లేదో చూడాలి.కన్నడ చిత్రం వజ్రకాయ తో నటన వైపు అడుగులేసింది ఈ కన్నడ కస్తూరి సుధీర్ బాబు 'నన్ను దోచుకుందువటే' తో టాలీవూడ్ లో ప్రవేశించింది. ఇస్మార్ట్ శంకర్ తో ఇండస్ట్రీ లో మంచి గుర్తింపు సంపాదించుకుంది నభా.

## బ్యాచిలర్ పార్టీ ఇటలీలో పెళ్లి తిరుపతిలో..!



అందాల నటి శ్రీదేవి తన నటన తో యావత్ భారతదేశం అంతటా మంచి పేరు సంపాదించుకుంది. అయితే ఆమె అకస్మాత్తుగా మరణించడం భారత సినీ పరిశ్రమకు ఎనలేని లోటు ఏర్పడింది అనడంలో సందేహం లేదు. ఆమె వారసురాలిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన పెద్ద కూతురు జాన్వీ కపూర్ తన అంద చందాలతో నటన తో తల్లికి దగ్గ తనయురాలు అవుతుందన్న నమ్మకం కలిగించ గలిగింది. ప్రస్తుతం బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. అయితే ఎంత సెలబ్రిటీ అయినా కూడా తను కూడా సాధారణ అమ్మాయిల లాగే తన పెళ్లి గురించి కలలు కంటున్నానని ఈ మధ్య ఒక ఇంటర్వ్యూలో తెలిపింది.వివరాల్లోకి వెళితే.. జాన్వీ కపూర్ తన పెళ్లికి సంబంధించిన ఎన్నో విషయాలను మీడియాతో తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో పంచుకుంది. అయితే పెళ్లి కంటే ముందు బ్యాచిలర్ పార్టీని తప్పకుండా చేసుకుంటానని అది చాలా గ్రాండ్ గా జరుపుతానని పేర్కొంది. పెళ్లికి ముందు తన స్నేహితులతో కలిసి దక్షిణ ఇటలీలోని కాప్రీ నగరంలో పడవలో బ్యాచిలర్ పార్టీ నిర్వహిస్తానని తెలిపింది. అయితే పెళ్లికి సంబంధించిన వేడుకలు మాత్రం మొదట మా అమ్మమ్మ ఇంటి నుంచే మొదలు పెడతుందని అన్నది. శ్రీదేవి సొంత ఊరు తమిళనాడులోని మైలాపూర్ కావడంతో మరియు అమ్మ శ్రీదేవికి చాలా ఇష్టమైన నివాసం కనుక అక్కడ నుంచే పెళ్లి వేడుకలు జరుపుకుంటానని జాన్వీ కపూర్ క్లారిటీ ఇచ్చింది.ముఖ్యంగా పెళ్లికి ముందు జరిగే సంగీత్ మెహందీ వేడుకలు మైలాపూర్ లోని బంధువుల మధ్య జరుపుకుంటే చాలా సంతోషంగా ఉంటుందని తెలిపింది. అయితే పెళ్లి మాత్రం తిరుపతి లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోనే ఖచ్చితంగా చేసుకుంటానని తన పెళ్లిని చాలా నిరాడంబరంగా పద్ధతిగా చేసువడమే తనకు ఇష్టమని పేర్కొంది. దేవుని సన్నిధిలో పెళ్లి జరుపుకోవడం వల్ల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతానని చెప్పింది. పెళ్లిని మన భారతీయ సాంప్రదాయాలకు తగ్గట్లుగా చేసుకుంటానని తనకు కాంచీపురం చీర అంటే చాలా ఇష్టమని పెళ్లికి అదే చీర కట్టుకుంటానని తెలిపింది. ఇకపోతే మెహందీ మరియు సంగీత్లకు పసుపు గులాబీ బంగారు రంగుల్లో ఉండే బట్టలు ధరిస్తానని అవి తనకు చాలా బాగా సూటవుతాయని పేర్కొంది.బంగారు ఆభరణాల కంటే డైమండ్ తో తయారు చేసిన నగలు అంటేనే తనకు బాగా ఇష్టమని పెళ్లికి డైమండ్ తో తయారు చేసిన వాటినే ధరిస్తానని జాన్వీ చెప్పింది. ఇక పెళ్లి కూడా రెండు రోజుల్లో ముగిసేలా ప్లాన్ చేసుకుంటానని పెళ్లి మండపాన్ని ఎక్కువగా పూలతో సాంప్రదాయంగా అలంకరిస్తే బాగుంటుందని తెలపింది. అసలు రిసెప్షన్ చేసుకోవాలనే ఆలోచన అయితే ప్రస్తుతం లేదని అన్నింటి కంటే ముందు పెళ్లి చేసుకోనేవాడు చాలా తెలివైన వ్యక్తి అయి ఉండాలని చెప్పింది. ప్రస్తుతం అయితే తనకు అలాంటి వ్యక్తులు ఎవరూ కనిపించలేదని పేర్కొంది.

## అల్లు అర్హా కు గ్రాండ్ వెల్కమ్ చెప్పిన 'శాకుంతలం' టీమ్..!





క్రియేటివ్ డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్న పౌరాణిక ప్రేమగాధ "శాకుంతలం". ఇందులో సమంత అక్కినేని – మలయాళ హీరో దేవ్ మోహన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మహాభారత గాథ ఆదిపర్వంలోని శకుంతల – దుష్యంతుడి ప్రేమ కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హా తెరంగ్రేటం చేస్తోంది.'శాకుంతలం' చిత్రంలో ప్రిన్స్ భరత పాత్రలో అల్లు అర్హా కనిపించనుంది. ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతున్న ఈ సినిమా షెడ్యూల్ లో అల్లు వారి గారాల పట్టి కూడా జాయిన్ అయింది. తాజాగా అల్లు అర్హా కు మేకప్ వేస్తున్న ఓ వీడియోని బయటకు వదిలారు. అలానే గుణశేఖర్ కుమార్తె మరియు నీలిమ గుణ కూడా ట్విట్టర్ లో 'లిటిల్ స్టార్ అల్లు అర్హా కోసం సిద్ధంగా ఉ ంది' అంటూ కార్వాన్ కు సంబంధించిన ఓ ఫోటోని షేర్ చేశారు.అల్లు అర్హా ను తన ఫస్ట్ డే షూట్ కోసం గ్రాండ్ గా స్వాగతం పలకడానికి చిత్ర బృందం కార్వాన్ ను అందంగా అలంకరించారు. కార్వాన్ డోర్ వద్ద ' లెటర్ బెలూన్ లతో లిటిల్ స్టార్ కు ఘనంగా స్వాగతం పలికినట్లు తెలుస్తోంది. ఇకపోతే అల్లు అర్హా సిల్వర్ స్క్రీన్ ఎంట్రీతో అల్లు ఫ్యామిలీ నాల్గవ తరం కూడా ఇండస్ట్రీలో అడుగుపెట్టినట్లు అయింది. తన క్యూట్ నెస్ తో ముద్దు ముద్ద మాటలతో ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అర్హా. 'శాకుంతలం' సినిమా ద్వారా అరంగేట్రం చేస్తుండటం గర్వకారణమని అల్లు అర్జున్ ఇది వరకే పేర్కొన్నారు.కాగా 'శాకుంతలం' చిత్రంలో శకుంతలగా సమంత.. దుష్యంతుడిగా దేవ్ మోహన్ కనిపించనున్నారు. వీరి తనయుడు భరత పాత్రలోనే అర్హా నటిస్తోంది. సంగీత బ్రహ్మ మణిశర్మ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. శేఖర్ వి జోసెఫ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ప్రవీణ్ పూడి ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో డీఆర్పీ – గుణా టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

## స్పెషల్ క్యాస్టింగ్ తో ఆసక్తిగా మారుతున్న శర్వానంద్ సినిమా.!




ప్రస్తుతం మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ చేస్తున్న పలు ఆసక్తికర ప్రాజెక్ట్ లు రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. అలాగే మరికొన్ని చిత్రాలు చిత్రీకరణ స్టేజ్ లో ఉన్నాయి. మరి వాటిలో దర్శకుడు కిషోర్ తిరుమల తెరకెక్కిస్తున్న క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రం "ఆడవాళ్ళూ మీకు జోహార్లు" అనే చిత్రం కూడా ఒకటి. స్టార్ హీరోయిన్ రష్మికా మందన్నా హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం గత వారమే కొత్త షెడ్యూల్ ని హైదరాబాద్ లో స్టార్ట్ చేసుకుంది.అయితే మంచి హంగులతో ఈ చిత్రంలో మరింత మంది స్టార్ క్యాస్టింగ్ కూడా యాడ్ అయ్యేనట్టు తెలుస్తుంది నటి ఖుష్బూ, అలాగే రాధికా శరత్ కుమార్ మరియు ఊర్వశి లాంటి నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. దీనితో ఈ చిత్రం మరింత ఇంట్రస్టింగ్ గా మారిందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com